నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శుక్రవారం | సెప్టెంబర్ 01, 2023 | www.navatelangana.com

ఏర్పుల పాపులు చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని పాలెం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి ఏర్పుల పాపులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రగాడపు నవీన్‌రావు, ప్రధాన కార్యదర్శి నోముల కేశవ రాజు, దళితబంధు కోఆర్డినేటర్ దైదా పరమేష్, మండల కోఆప్షన్ ఖాసీం, సర్పంచ్ ఏకుల కవితావిజయ్, గ్రామశాఖ అధ్యక్షుడు నోముల తెజ్‌కుమార్, మాజీ ఎంపీటీసీలు నాగేల్లి వెంకటయ్య, మాచర్ల స్వామి, నాయకులు జక్కు వెంకట్‌రెడ్డి, బద్రి, సైదులు, అంజయ్య ఉన్నారు.

నిజాయితీచాటుకున్న హోం గార్డ్

నవతెలంగాణ-మిర్యాలగూడ



రాఖీ పండగ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మోహన్‌బాబు ఆదేశాను సారాంగా హోమ్ గార్డ్ కోడిరెక్క కిరణ్ కుమార్ ఆర్టీసీ బస్సు స్టాండ్ వద్ద గురువారం విధులు నిర్వహిస్తుండగా అక్కడ ఒక మని పర్సు దొరికింది. అందులో 37 వేల రూపాయల నగదు, ఆధార్ కార్డు, బ్యాంకు క్రెడిట్, డెబిట్ కార్డులు ఉన్నాయి. దానిలో ఉన్నా అడ్రస్ ప్రకారంగా ఎస్ఐ సదరు వ్యక్తి గుండా నవీన్ రాంనగర్ బంధం నివాసిగా గుర్తించి పర్సు పోగొట్టుకున్న వ్యక్తిని పిలిచి విచారించి హోమ్ గార్డ్ చేతుల మీదుగా అందించారు. సదరు నవీన్ ట్రాఫిక్ ఎస్ఐ, హోమ్ గార్డ్ కిరణ్‌కు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నల్లగొండకు ఐటీ శోభ

- నేడు మెగా జాబ్ మేళా
- 8,640 దరఖాస్తులు
- పాల్గొననున్న 15 కంపెనీలు
- మొదటి దశలో 325 మందికి ఉద్యోగాలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ద్వితీయ శ్రేణి నగరాలకు ఐటీ సేవలను విస్తరించి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. మొన్నటి దాకా ఐటీ పరిశ్రమలు అంటే కేవలం హైదరాబాద్ మాత్రమే అని అనుకునేవారు. కానీ ఐటీ రంగాన్ని ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరించి అందుకు కృషి చేస్తున్న కేసీఆర్ సర్కార్ ఇప్పుడు మరో ముందడుగు వేసింది. ఇప్పటివరకు కరీంనగర్, మహబూబ్‌నగర్, సిద్దిపేట, ఖమ్మంలలో మాత్రమే ఐటీ హబ్‌లను అందుబాటులోకి తెచ్చిన ప్రభుత్వం తాజాగా నల్లగొండ జిల్లాలోనూ ఐటీ హాబు ఏర్పాటు చేసింది. ఈ ఐ టీ హబ్ ఈనెల రెండవ వారంలో ప్రారంభానికి సిద్ధమవుతోంది. ఈనెల 10 లేదా 15వ తేదీన ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఐటీ హబ్‌ను ప్రారంభించే అవకాశం ఉంది. ఇప్పటికే 1,100 వందల కోట్ల రూపాయలతో జరిగిన అభివృద్ధి పనులతో నల్లగొండ పట్టణం సర్వాంగ సుందరంగా మారింది. తాజాగా ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఐటీ హాబ్ నల్లగొండ జిల్లాకు మణిహారంగా మారనుంది. ఈ ఐటీ హబ్‌తో జిల్లాలోని యువతకే ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఒకప్పుడు రాష్ట్ర రాజధానితో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలకు, విదేశాలకు వలస వెళ్లిన యువత ఐటీ కంపెనీలు తమ జిల్లాకే రావడంతో స్థానికులకే ఉద్యోగాలు వస్తాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు.





90 కోట్లతో నిర్మాణం

నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో గల పాలిటెక్నిక్ కళాశాల పక్కనే ఐటీ హబ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. మొదట 75 కోట్ల రూపాయలతో పనులు పూర్తి చేయాలని అనుకున్న దానికి మరొక 15 కోట్ల రూపాయలను వెచ్చించి మొత్తం 90 కోట్ల రూపాయలతో ఐటీ హబ్ నిర్మాణం కొనసాగుతుంది. గత 2021 వ సంవత్సరంలో రాష్ట్ర ఐటీ పురపాలకశాఖ మంత్రి కేటీఆర్, విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిలు ఐటీ హబ్‌కు శంకుస్థాపన చేశారు. నాలుగు ఎకరాల స్థలంలో 1.5 లక్షల స్క్వేర్ ఫీట్ల విస్తీర్ణంతో, ఆరు అంతస్తులో నిర్మాణం జరుగుతుంది.

నేడు జాబ్ మేళా..

ఐటీ ఉద్యోగాల కోసం నేడు నల్లగొండ పట్టణంలోని లక్ష్మీ గార్డెన్‌లో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు. ఉదయం 9 గంటలకు నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి జాబ్ మేళాను ప్రారంభిస్తారు. ఈ జాబ్ మేళాకు నేటి వరకు సుమారు 8 వేలకుపైగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు వచ్చినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఉద్యోగుల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోని వారు కూడా నేడు రిజిస్ట్రేషన్ చేసుకొని జాబ్ మేళాలో పాల్గొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎనిమిది వేల దరఖాస్తులకు మరో మూడు వేల దరఖాస్తులు పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. కాగా జాబ్ మేళాకు పదివేల మందికిపైగా నిరుద్యోగులు హాజరయ్యే అవకాశం ఉన్నందున జాబ్ మేళా నిర్వహించే లక్ష్మీ గార్డెన్ ఫంక్షన్ హాల్‌కు ఇరువైపులా, ముందు భాగంలో టెంట్లు, పార్కింగ్‌కు ప్రత్యేకమైన స్థలం కేటాయించటంతో పాటు మొత్తంగా పదివేల మంది కూర్చునే విధంగా ఏర్పాట్లను పూర్తి చేశారు.

పాల్గొననున్న కంపెనీలు...

ఈ జాబ్ మేళాలో 15 కంపెనీలు పాల్గొంటున్నాయి. సీ 2 ఎస్ టెక్నాలజీస్, కేబీకే గ్రూప్, న్యూమరిక్ టెక్నాలజీస్, ఎన్ ఫాక్స్ ఇంక్, స్వాష్ బీఐ, ఇన్ఫో జంక్షన్ ఎల్ఎల్‌సీ, డైజిగ్స్ ఫార్మ్ ఇంక్, కాస్ ఎక్స్ ఏఐ, స్మార్ట్ ఐఎంఎస్, హెర్మిటేజ్ ఇన్ఫో, బీసీడీసీ క్లౌడ్ సెంటర్స్ ప్రైవేట్ లిమిటెడ్, డీ మాంజ్ టెక్నాలజీస్, పి జి కే టెక్నాలజీస్, జీఎస్ ఆర్ మీడియా, హిట్ లూప్ తదితరుల కంపెనీలు పాల్గొన్నాయి. కాగా మొదటి దశలో 325 మంది అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. ఐటీ హబ్ ప్రారంభం రోజున వీరంతా ఉద్యోగాలలో చేరనున్నారు.

రాత పరీక్ష ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక...

జాబ్ మేళాకు హాజరైన అభ్యర్థులకు వివిధ కంపెనీలు వారి వారి నిబంధనల ప్రకారం రాత పరీక్ష, ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. ఎంపికైన అభ్యర్థులకు కేటాయించిన ఉద్యోగాల వారీగా 1,50,000 నుండి 12 లక్షల వరకు వేతనం ఉంటుందని వివిధ కంపెనీల ప్రతినిధులు పెరుకోంటున్నారు.

ఉద్యోగాలు.. వేతనం...

ఐటీ హబ్‌లో అన్ని సాఫ్ట్వేర్ రంగానికి సంబంధించిన ఉద్యోగాలే ఉన్నాయి. బిటెక్, ఎంటెక్, ఎంసీఏ, ఎంబీఏ, తోపాటు డిగ్రీ చేసిన నిరుద్యోగులకు ఉద్యోగాలు లభించనున్నాయి. టెలికాలర్, అడ్మిన్ జాబ్స్, డెవలపర్స్ మేనేజర్, హెచ్ ఆర్, ఇలా పలు రకాల ఉద్యోగాలను ఈ జాబ్ మేళాలో భర్తీ చేయనున్నారు. అయితే ఈ ఐటి హాబ్ నందు పూర్తిస్థాయిలో 1080 ఉద్యోగాలతో భర్తీ చేయనున్నారు. కాగా షిఫ్టుల వారిగా అయితే వాటి సంఖ్య పెరిగే అవకాశం ఉంది. రెండు షిఫ్టల వారిగా అయితే 21 60 ఉద్యోగాలు, మూడు షిఫ్టులు అయితే మరో వెయ్యి ఉద్యోగాలు అంటే 3 వేలకు పైచిలుకు ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. వారి వారి ఉద్యోగ స్థాయిని బట్టి వేతనాలను అందివనున్నారు.

కులవృత్తులను ఆదుకునేందుకు కృషి

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ



కులవృత్తులను అందుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని 17వ వార్డులో రూ.5లక్షలతో నిర్మిస్తున్న పూసల సంఘం భవనం నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూసల వారి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పూసల కులస్తులకు అండగా ఉంటామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ మహిళలు రాఖీ కట్టారు. నియోజకవర్గం పూసలి సంఘం మద్దతు తెలుపుతూ కారు గుర్తుకు ఓటేస్తామని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అల్లంపల్లి నర్సింహ, వైస్ చైర్మెన్ రహత్ అలీ, జడ్పీటీసీ కేతవత్ బాలు, స్థానిక కౌన్సిలర్ చిత్రం ప్రదీప్, పొన్నబోయిన సైదులు, మహమ్మద్ రైస్, చెన్నయ్య, పూసలి సంఘం రాష్ట్ర నాయకులు నూతనగంటి పురుషోత్తం, ఎంపీటీసీ నూతనగంటి సైదమ్మ రఘు, పోద్దిల శ్రీను, నూతనగంటి గోపాల్, జింకల లింగయ్య, ఉప్పల శ్రీనివాస్, బొడ్డుపల్లి కృష్ణ, పొట్ట మధు, పూసలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేద ముస్లింలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

పేద ముస్లింలను ఆదుకోవడం ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రామావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని ముస్లిం మత పెద్దలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మసీదుల్లో దశాబ్దాలకుపైగా సేవలందిస్తున్న ఇమామ్‌లకు, మౌజమ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం గౌరవ వేతనం ఇస్తుందన్నారు. నియోజకవర్గంలో రూ.1.50కోట్లతో షాదిఖనలు, మసీదు, కబురస్తాన్ పహర్ గోడలు, అరబి పాఠశాలల నూతన పహరి గోడలు నిర్మాణాలకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో 147మందికి మైనార్టీలకు మైనార్టీ బంధు చెక్కుల పంపిణీ, దేవరకొండ పట్టణంలో కబుర్ స్థాన్ రూ.14లక్షలు, రూ.5లక్షలతో మహిళల జిమ్ త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సర్వ మతాల సంప్రదాయాలకు ఆచార వ్యవహారాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మైనారిటీ పిల్లల కోసం అద్భుతమైన రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రభుత్వం నిర్మించి నాణ్యమైన విద్యను అందిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ రహత్ అలీ, ముక్తి జవిద్ ఉషెన్, ముక్తి ఎర్రరాం, మౌలానా ఫరూక్, మౌలానా మజీద్, మౌలానా నజీర్, మౌలానా ఉమెర్ జాకిర్, అలిమ్, షబ్బీర్, బషీర్, తౌఫిక్ ఖాద్రీ, ఇలియస్, జవిద్, ఉస్మాన్, జనీబాబా, ఇలియస్ పటేల్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి

- ప్రతివార్డు అభివృద్ధికి రూ.5లక్షల చొప్పున కేటాయింపు
- మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి అన్నారు. గురువారం నల్లగొండ మున్సిపాలిటీలో నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండ పట్టణాన్ని రూ.1400 కోట్ల నిధులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామని, మరిన్ని నిధులను ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సహకారంతో తెచ్చి మరింత అభివృద్ధి చేస్తానన్నారు. నల్లగొండ పట్టణాన్ని భవిష్యత్ తరాల కోసం ముందుచూపుతో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. పట్టణంలో లింకు రోడ్లతో పాటు డ్రెయినేజీ సమస్యను పూర్తిగా రూపుమాపేందుకు ప్రణాళికతో ముందుకు సాగుతున్నామన్నారు. పట్టణ అభివృద్ధి కోసం ప్రతి వార్డుకు రూ.5లక్షల నిధులను కేటాయించామని పేర్కొన్నారు. సెప్టెంబర్ నెలలోనే ఐటీ హబ్‌ను ప్రారంభించనున్నామని, ఈ హబ్ ద్వారా స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు రానున్నాయన్నారు. అందుకోసం శుక్రవారం పట్టణంలోని లక్ష్మీ గార్డెన్స్‌లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని అందుకోసం ఆన్‌లైన్ ద్వారా ఇప్పటికే 8,640 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలలో అర్హులైన పేదలకు అవకాశం లభించడం లేదని కేవలం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. సావర్కర్ నగర్, గాంధీనగర్‌లో డ్రెయినేజీ సమస్య విపరీతంగా ఉందని ఎన్నిసార్లు సభ దృష్టికి తీసుకువచ్చిన పరిష్కారం కావడం లేదని వాపోయారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ కమిషనర్ కేవీ.రమణాచారి, డీఈలు, ఏఈలు, అధికారులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

సామ సత్తిరెడ్డికి శ్రద్ధాంజలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు మాధవడవెల్లి గ్రామ మాజీ సర్పంచి సామ సత్తిరెడ్డి గురువారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ మండల వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, సీపీఐ(ఎం) మాజీ మండల కార్యదర్శి గాలి నరసింహ సామ సత్తిరెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కల్లూరీ యాదగిరి మాట్లాడుతూ సీపీఐ(ఎం) సీనియర్ నాయకులుగా, గ్రామ సర్పంచ్‌గా 15 ఏండ్లుగా పేద ప్రజలకు, అన్గారిన వర్గాల కోసం తీవ్రంగా కృషి చేసిన సామ సత్తిరెడ్డి మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు చింతపల్లి బయన్న, మండల కమిటీ సభ్యులు దండు నాగరాజు, పల్ల అశోక్, మాజీ సర్పంచి మర్రి రామలింగం, గ్రామ పార్టీ సానుభూతిపరులు పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు

ఘనంగా రాఖీ వేడుకలు



గుత్తా సుఖేందర్‌రెడ్డి కార్యాలయంలో..

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా కేంద్రంలో రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం రాఖీ పండుగ సందర్భంగా శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ మహిళా నాయకురాలు మాలే శరణ్యరెడ్డి, తదితరులు రాఖీ కట్టారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, కమిషనర్ డాక్టర్ కేవీ.రమణాచారికి, బీఆర్ఎస్ నాయకురాలు మాలే శరణ్యరెడ్డి, పలువురు మహిళ కౌన్సిలర్లు రాఖీ కట్టి ఆత్మీయతను చాటుకున్నారు. అదేవిధంగా టీఎన్జీఓఎస్ భవనంలో టీఎన్జీఓఎస్ జిల్లా అధ్యక్షులు శ్రవణ్ కుమార్‌కు పలువురు మహిళా ఉద్యోగులు రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.



నల్లగొండ మున్సిపల్ కార్యాలయంలో..

దేవరకొండ : ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలని సందేశాన్ని తెలియజేయడమే రక్షాబంధన్ ఉద్దేశ్యమని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌కు పిఏపల్లి మండల వైస్ ఎంపీపీ అర్వపల్లి సరిత నర్సింహ రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం స్థానిక పాఠశాల ,కళాశాల వసతి గృహాల్లో, బాలికల జూనియర్ కళాశాలలో రక్షబంధన్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వంగూరు వెంకటేశ్వర్లు విద్యార్థులంతా సోదర భావంతో మెలుగుతూ ఉండాలన్నారు. మహిళాపై, ఆడపిల్లలపైన జరిగే దాడులను, హత్యలను, అత్యాచారాలను అరి కట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలమూరి పరుశురాం, బాలాజీ, సౌభాన్ తదితరులు పాల్గొన్నారు.





దేవరకొండ

మిర్యాలగూడ : అన్నదమ్ముల అనుబంధానికి రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తుందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్ అన్నారు. రాఖీ పండుగ సందర్భంగా పట్టణం, అన్ని గ్రామాలలో సోదరులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేకు మహిళలు, చైర్మెన్ భార్గవ్‌కు అతని సోదరి రాయపూడి భవాని రాఖీ కట్టారు. నియోజకవర్గంలో పండుగా వాతావరణం నెలకొంది.

బహుజనుల ఆధ్వర్యంలో రాఖీ..!
అక్కచెల్లెల అనుబంధాలకు ప్రతీక

అన్నదమ్ముల అనుబందానికి రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తుందని బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోత్ దశరథ్ నాయక్ అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా గురువారం స్థానిక అమరవీరులకు స్తూపం వద్ద వివిధ సంఘాల నాయకులకు, బహుజనులకు బీసీ సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోదరీ సోదరులు కలుసుకొని ఆప్యాయంగా,అనుబంధాన్ని పెంచుకునేలా రాఖీ దోహదపడుతుందని చెప్పారు. బంటు కవిత మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను జిల్లా ఏర్పాటు ఉద్యమంలో భాగస్వామ్యం చేసేందుకు బహుజనులను కలిసి రాఖీ కట్టి కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు మోసిన్ అలీ, జ్వాలా వేంకటేశ్వర్లు, నాగేశ్వరావు,వెంకటయ్య, హతిరాం తదితులున్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో...

ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గిరిజన బాలుర వసతి గృహం నందు విద్యార్థినులతో ఎస్ఎఫ్ఐ నాయకత్వం రాఖీ కట్టించుకొని రక్షాబంధన్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదానాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి జగన్ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న ఎస్ఎఫ్ఐ నాయకులు వినయ్ సమీర్, రవి, నుమాన్, సాయి, తరుణ్, గాయత్రి, కవిత, అరుణ, చిట్టి, సరిత, తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ

నకిరేకల్ : అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల మధ్య ఉండే ఆప్యాయత, మమతానురాగాలు వెలకట్టలేనివని, వారి అన్యోన్యమైన అనుబంధానికి శుభసూచికగా నిలిచే రాఖీ పౌర్ణమి ఒక కుటుంబంలోనే కాక యావత్ సమాజంలో సోదరభావాన్ని పెంపొందిస్తుందని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. గురువారం రాఖీ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు మహిళా ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు,మహిళా నాయకురాళ్లు క్యాంపు ఆఫీస్ సిబ్బంది ఎమ్మెల్యేను కలిసి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అందరికీ రాఖీ శుభాకాంక్షలు తెలిపి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాఖీ కట్టిన వారిలో జెడ్పీటీసీ మాధ ధనలక్ష్మి, మహిళలు ఉన్నారు.



నకిరేకల్

టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ కు కేతపల్లి మండల మహిళా అధ్యక్షురాలు నకిరేకంటి మంగమ్మ రాఖి పండుగను పురస్కరించుకొని ఆయనకు రాఖీ కట్టి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.



చండూరు

మిర్యాలగూడరూరల్ : అన్నాచెల్లెల్లు, అక్కా తమ్ముళ్ల అనురాగానికి ప్రతీక రక్షాబంధన్ పండగను స్థానిక అవంతిపురం గ్రామంలో ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో, పట్టణంలో బీసీ బాలుర వసతి గృహంలో జిల్లా సాధన ఉద్యమ నాయకులు బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నవీన, స్రవంతి, అమూల్య, పూజ, లక్ష్మి, సుజాత, అంజలి, నస్రీన్, జాహ్నవి, అనూష, అశ్విని, సంధ్య, వందన, పల్లవి, దీపిక, అమృత తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ

చండూరు : అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల మధ్య ఉండే ఆప్యాయత, మమతానురాగాలు వెలకట్టలేనివని, వారి అన్యోన్యమైన అనుబంధానికి శుభసూచికగా నిలిచే రాఖీ పౌర్ణమి, ఒక కుటుంబంలోనే కాక యావత్ సమాజంలో సోదరభావాన్ని పెంపొందిస్తుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం రాఖీ పండుగ సందర్భంగా హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో పలువురు మహిళా ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు, మహిళా నాయకురాళ్లు ఎమ్మెల్యే ని కలిసి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అందరికీ రాఖీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా ప్రజా ప్రతినిధులు, నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

చండూరు మండలంలో..

మండలంలో రాఖీ వేడుకలు అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్ల మధ్య అనుబంధంతో ప్రేమగా గురువారం రాఖీ కట్టి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం సోదరులు సోదరీమణుల నుంచి ఆడపడుచుల ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న మాట్లాడారు.



కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి : అన్నాచెల్లెళ్ల ప్రేమానురాగాల అనుబంధానికి ప్రతీకైనటువంటి రాఖీ పౌర్ణమి వేడుకలను గురువారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాలలో మహిళలు చిన్నారులు తమ తోబుట్టువులు అన్నదమ్ములకు రాఖీలను కట్టి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించుకున్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ- తుంగతుర్తి

వారంతా చిన్ననాటి స్నేహితులు.... కలిసిమెలిసి ఆటలాడుకుంటూ చదువుకున్నారు. పెరిగి పెద్దయి ఎవరికి వారు జీవితాలలో స్థిరపడ్డారు. ఇంతలో తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు గుండెపోటుతో అకాల మృతి చెందాడన్న విషయం తెలిసి చలించిపోయారు. ఎలాగైనా స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకొని బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపి చేతనైన సహాయాన్ని చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు నగదు సేకరించి మొత్తాన్ని మిత్రుడి భార్యకు అందజేశారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామానికి చెందిన మల్లెపాక మల్లేష్ గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-05 పదో తరగతి చదువుకున్నాడు. ఈ బ్యాచ్ కి చెందిన బాల్య మిత్రులు బొల్లం లింగయ్య ,రాంబాబు, మోదాల పరమేష్, సతీష్, లింగయ్య, నరేష్ ,నాగరాజు, రమేష్ ,కరుణాకర్, ప్రసాద్ మిత్రుని కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందజేశారు.

'సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని మళ్లీ గెలిపిస్తాయి'

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ గెలుస్తారని తిరుమలగిరి మండల బీఆర్ఎస్ యువ నాయకులు మేడిద మహేష్ ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ఆరోపణలు ప్రచారాలు మానుకొని రాబోయే రోజుల్లో తుంగతుర్తి ప్రజలు ప్రతిపక్షాలకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధి కి ఆమడ దూరంలో ఉన్న మన నియోజవర్గాన్ని ఎమ్మెల్యే కిషోర్ కుమార్ ఎమ్మెల్యే అయిన తరువాత 9 ఏండ్ల పాలనలో నియోజకవర్గాన్ని అన్నీ రంగాలలో అభివృద్ధి చేయడమే అదేవిధంగా తిరుమలగిరి మండలానికి దలిత బంధు పథకం ద్వారా 2300కోట్ల రూపాయలతో దళితుల జీవితాల్లో వెలుగులు నింపాడు, అంతే కాకుండా అన్ని సమయాలలో అందుబాటులో ఉంటూ . ప్రజల సమస్యలు తీరుస్తున్నడు.గతంలో లో అన్ని గ్రామాల్లో రోడ్లు ఎలా ఉన్నాయి ఇపుడు ఎలా ఉన్నాయి అని ఒక్కసారి ప్రతీ పక్షాలు ఆలోచించి మాట్లాడాలని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రం లో అనేక సంక్షేమ పథకాలు బీఆర్ఎస్‌ను రానున్న రోజుల్లో గెలిపిస్తాయి అని ధీమా వ్యక్తం చేశారు.

పార్క్‌కు రూ.50 లక్షలు కేటాయించి ఆధునీకరించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట



పట్టణంలోని జమ్మిగడ్డ హౌసింగ్ బోర్డ్‌లో ఉన్న పార్క్‌కు రూ.50 లక్షలు కేటాయించి అన్ని రకాలుగా ఆధునీకరించి ప్రజలకు పూర్తి స్థాయిలో ఉపయోగం లోకి తీసుక రావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో మంత్రి జగదీశ్‌రెడ్డిని కోరారు. 993 లో అద్దె కొనుగోలు పద్ధతిలో ఉమ్మడి రాష్ట్రంలో సూర్యాపేట మున్సిపల్ పరిధిలో గోపాల పురం ప్రస్తుత 36 వార్డ్ లో 6 ఎకరాల 6 కుంటల భూమిలో 101 ఇండ్లు నిర్మించారని, 2000 నుండి రిజిస్ట్రేషన్ ప్రారంభించి 2005లో మున్సిపల్ కి అప్పజెప్పారని పేర్కొన్నారు. 14 శాతం ఓపెన్ ప్లేస్, 30 శాతం రోడ్లు ,ఇందులో 30 కుంటలు రెండు పబ్లిక్ పార్క్ ల కింద కేటాయించగా 14 కుంటల స్థలాన్ని పార్క్ కింద తీసి పార్క్ నిర్మించారని పేర్కొన్నారు. పార్క్ లో చుట్టూ చెట్లు, ఫుట్ పాత్ , రెండు వాచ్ రూమ్స్ నిర్మించారని తెలిపారు. అదేవిధంగా పెద్ద వాటర్ ట్యాంక్ నిర్మించి దానికింద వ్యాయమ పరికరాలు అమార్చారని కానీ అవి పనికి రాకుండా పోయి శిథిలావస్థకు చేరాయని పేర్కొన్నారు. వాస్తవానికి ట్యాంక్ కింద వ్యాయమ పరికరాలు పెట్టకూడదని ప్రమాదం జరిగే పరిస్థితి ఉంటుందని పేర్కొన్నారు. పార్క్ చుట్టూ 100 ఫీట్ల స్థలం ఉన్న ఉపయోగించలేదని తెలిపారు. ఆదివారం, ఇతర పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులతో చిన్న పిల్లలు నుండి పెద్దవారు దాక పెద్ద సంఖ్యలో పార్క్ కు వస్తున్నరని వారికి మంచినీటి సౌకర్యం తో పాటు, ఆట పరికరాలతో పాటు ఉదయం, సాయంత్రం కాలనీ వాసులకు వాకింగ్ కు అనుగుణంగా లేదన్నారు. రాత్రి పూట పార్క్ లో సెంటర్ లైటింగ్ లేక పోవడంతో ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని,రాత్రి పూట గంజాయి బ్యాచ్ తిరుగుతుందని విమర్శించారు. కొత్తగా వ్యాయమ పరికరాలు, పిల్లలకు ఆట పరికరాలు,పార్క్ మధ్యలో సెంటర్ లైటింగ్ తో పాటు వాటర్ పాంటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.ఇద్దరు స్వీపర్స్ తో పాటు నైట్ వాచ్ మెన్ ని నియమించాలని పేర్కొన్నారు. ట్యాంక్ ఓవర్ ఫ్లో వల్ల నీరు బజారు మీదికి వచ్చి పాదాచారులకు అసౌకర్యం గా మారిందన్నారు.పార్క్ పక్కన హౌసింగ్ బోర్డ్ వేసిన రేకుల షెడ్ ను కొత్తగా సీనియర్ సిటిజన్ విశ్రాంతి భవనాన్ని నిర్మించాలని నెమ్మాది కోరారు. పార్క్ కు నిధులు రాబట్టి ఆధునికరించేందుకు మాజీ మున్సిపల్ చైర్మన్ స్థానిక కౌన్సిలర్ గుండూరి ప్రవళిక కావల్సిన నిధులు మంజూరు చేయించాలని పేర్కొన్నారు.

బీసీ బంధు చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్



హుజూర్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని ఏడు మండలాలు, రెండు మున్సిపాలిటీల పరిధిలో 280 మంది లబ్ధిదారులకు మొదటి విడతగా బీసీ బందు లక్ష రూపాయల చెక్కులను స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గురువారం నూతన ఎమ్మెల్యే కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మికులను కార్మికులుగా కాకుండా యజమానులుగా చూడాలని ఉద్దేశంతో కార్మికులు వారు సొంతంగా వ్యాపారాలు నిర్వహించుకొని అభివృద్ధికి చేరుకోవాలనే ఉద్దేశంతో బీసీ బందు ప్రవేశపెట్టి అర్హులైన లబ్ధిదారులకు ఈ పథకాన్ని వర్తింప చేస్తున్నారన్నారు. నియోజకవర్గ పరిధిలో గత 50 సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి మూడున్నర సంవత్సరాలలోనే చేసి చూపెట్టానని తెలియజేశారు. నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం తాను శ్రమిస్తున్నానని నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో కూడా అభివృద్ధి చేస్తున్నానని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు వినియోగించుకొని ఆర్థికంగా బలోపేతం చెందాలని ఆయన ఆశించారు ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు బీసీ కార్పొరేషన్ అధికారులు ఎంపీడీవోలు కార్మికులు లబ్ధిదారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రుణాలు చెల్లించి సంఘ అభివృద్ధికి కృషి చేయాలి

పీఏసీఎస్ చైర్మెన్ నలజాల శ్రీనివాసరావు

నవతెలంగాణ-కోదాడరూరల్



రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి కృషి చేయాలని పీఏసీఎస్ చైర్మెన్ నలజాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని యర్రవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు దీర్ఘకాలిక రుణాలను గొర్రెలకి, గేదెలకు సుమారుగా 30 లక్షల రూపాయల రుణాలను నాబార్డు వారు నిధులనుండి మంజూరు చేయించి సంఘ చైర్మెన్ నలజాల శ్రీనివాస్‌రావు చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి భాగస్వాములు కావాలని కోరారు. ఇంకా మిగిలిన రైతులకు సుమారుగా 30 లక్షల రూపాయలను అందించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుగులోతు సైదా, గుగులోతు సాజి, బీమా, గుగులోతు విజయ, గుగులోతు చిలకమ్మా, సంఘ కార్యదర్శి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-తుంగతుర్తి



కార్మికుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం నియోజకవర్గ బాధ్యులు గౌడిచర్ల సత్యనారాయణ గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ వల్లనే కార్మికులకు హక్కులు కలిగాయన్నారు. గత పాలకులు కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ప్రమాదవశాత్తు ఎవరైనా కార్మికుడు మరణిస్తే రూ6లక్షల 30వేలు లక ప్రమాద భీమా కల్పించిన ఘనత కేసిఆర్ కి దక్కిందన్నారు. సెప్టెంబర్ 1న మండల కేంద్రంలో జరిగే ర్యాలీకి భవన కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. మండల ఉపాధ్యక్షులు తూము వెంకన్న భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొంకూరి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు కూరపాటి సోమేశ్ , కుంభం మహేష్, పోలేపాక రాజేష్, కొమ్ము జనార్ధన్, నాగయ్య ముత్తయ్య, వీరస్వామి, రామచంద్రు, జయమ్మ, రమణమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు రక్షణ కల్పించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

దేశవ్యాప్తంగా న్యాయవాదులపై భౌతిక దాడులు, హత్యలు జరుగుతున్నాయని అందుకు నిరసనగా గురువారం న్యాయవాదులు తమ విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా భారసోసియేషన్ అధికార ప్రతినిధి కాలువ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉత్తర ప్రదేశ్‌లో న్యాయవాదని తన ఛాంబర్‌లోనే ప్రత్యర్థులు తుపాకితో కాల్చి హత్య చేశారని, ఈ అమానుశాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. న్యాయవాది హత్యకు నిరసనగా న్యాయవాదులు శాంతియుతంగా తమ నిరసన చేస్తున్న సందర్భంలో న్యాయవాదులపై పోలీసులు లాఠీచార్జి చేశారన్నారని, ఉత్తర ప్రదేశ్ పోలీసుల చర్యలను తీవ్రంగా ఖండించారు. పోలీస్ అధికారులపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని, న్యాయవాదులకు రక్షణ చట్టం చేసి అమలు చేయాలన్నారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జి శ్యామ్ కుమార్‌కు జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్‌కు వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సిహెచ్.యాదగిరి, జక్కుల వీరయ్య, చల్లా కృష్ణయ్య, అంజయ్య ఉదారి యాదగిరి, ఎమ్మెస్ రామారావు, కొట్టు సురేష్, పాలేటి శ్రీనివాసరావు, ఎం.నాగేశ్వరరావు, శ్రీనునాయక్, రాముడు నాయక్, గోవర్ధన్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్

కోదాడరూరల్ : యూపీలో న్యాయవాదులపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గాలి శ్రీనివాసనాయుడు అన్నారు. గురువారం పట్టణంలోని కోర్టు ఆవరణలో ఉత్తరప్రదేశ్‌లో వరుసగా న్యాయవాదులపై కొందరు దుండగులు దాడి చేయడాన్ని ఖండిస్తూ న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శరత్ బాబు, ట్రెజరర్ పాశా, సీనియర్ న్యాయవాదులు వేజుల్ల రంగారావు, నరసింహారావు, బాల్ నరసయ్య, మంద వెంకటేశ్వర్లు ఉయ్యాల నరసయ్య, రియాజ్,కోదండపాణి, నాగరాజు, హేమలత, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి చెస్ సెలక్షన్స్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేట



సెప్టెంబర్ 2 నుండి 3 వరకు నిర్వహించే తెలంగాణ రాష్ట్ర చెస్ సెలక్షన్స్ ను జయప్రదం చేయలసిందిగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ తెలిపారు. గురువారం స్థానిక గండూరి కృపాకర్ నివాసంలో జరిగిన బ్రోచర్ అవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడారు. జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షలు గండూరి కృపాకర్ ఆద్వర్యంలో స్థానిక పబ్లిక్ క్లబ్‌లో శనివారం, ఆదివారం జరిగే అండర్ 19 బాయ్స్ అండ్ గర్ల్స్ చెస్ పోటీలలో గెలుపొందిన వారిని గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో జరిగే నేషనల్స్ సెలక్షన్లకు పంపిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్నితెలంగాణ రాష్ట్రంలోని చెస్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షలు గండూరి కృపాకర్ మాట్లాడుతూ చెస్ పోటీల నిర్వహణలో సూర్యాపేట ప్రత్యేక స్థానం సంపాదించిందని పేర్కొన్నారు. ప్రతి నెల చెస్ పోటీలు నిర్వహించి క్రీడాకారుల లోని సృజనాత్మకతను వెలికితీసి మేథాశక్తిని పెంపొందించడానికి చెస్ పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి ఎల్. సతీష్‌కుమార్, ఆంగోత్ బావ్‌సింగ్, రాచకొండ శ్రీనివాస్, పిశిక వీరయ్య, బెజగం ఫణి, తేరటపల్లి సతీష్, మిట్టపల్లి రమేష్, డా? రమేష్‌నాయక్, యండి, రషీద్, జూలకంటి నాగరాజు, దాసరి రమేష్, మంచాల శ్రీనివాస్, కోమటి శేఖర్, మిట్టపల్లి శ్రీధర్, యండి,ఇస్మాయిల్, నవీన్, కుక్కడపు బిక్షం, కొప్పు సందీప్, కళ్యాణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఇతర వివరాలకు యల్ సతీష్‌కుమార్ సెల్ : 8555008996, 9394753343 సంప్రదించాలని కోరారు.

బదిలీలు ,పదోన్నతులు చేపట్టాలి

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు

నవతెలంగాణ-కోదాడరూరల్

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ పై గత ఏడు నెలలుగా కొనసాగుతున్న స్టేను హైకోర్టు ఎత్తివేయడాన్ని టీఎస్ యూటీఎఫ్ స్వాగతీస్తుందని జిల్లా కార్యదర్శి ఎస్.నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుర్తింపు సంఘాల రాష్ట్ర, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు ప్రత్యేక పాయింట్లను తాత్కాలికంగా తొలగిస్తూ న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను గౌరవిస్తున్నామని తెలిపారు. ఎనిమిదేండ్లుగా పదోన్నతులు, ఐదేళ్ళుగా బదిలీలు జరగక వేలాది పోస్టులు ఖాళీగా ఉండటంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు తీరని నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. ఇప్పటికే తీవ్రమైన జాప్యం ఏర్పడినందున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే షెడ్యూల్ ప్రకటించి బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని కోరారు.

సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన

నవతెలంగాణ-గరిడేపల్లి



మండలంలోని పరెడ్డిగూడెం గ్రామంలో వాళ్ళబుదాస్ సైదులు సేంద్రీయ వ్యవసాయ క్షేత్రాన్ని గురువారం కీలక ఉత్పత్తులైన కేవీకే గడ్డిపల్లి మృతిక శాస్త్రవేత్త ఏ.కిరణ్ సందర్శించారు. తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రదర్శన క్షేత్రంలో భాగంగా రైతు సేంద్రియ వ్యవసాయ పద్ధతులలో వరిని పండిస్తున్నట్టు తెలిపారు. రైతులు రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకం ద్వారా భూసారం పెరుగుతుందని, దీని నుంచి మంచి దిగుబడినీ పొందవచ్చునని తెలిపారు. సేంద్రీయ వ్యవసాయానికి అవసరమైన కీలక ఉత్పత్తులైన జీవన ఎరువులు రైతుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, .జీ. ఏసు, కే. నరసింహారావు, కే.పద్మ పాల్గొన్నారు.

రాఖీ పౌర్ణమి వేడుకలు



తిరుమలగిరి

నవతెలంగాణ-తిరుమలగిరి

హైదరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో గురువారం రక్షా బంధన్ పండగను పురస్కరించుకొని తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్ కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేసిన జెడ్పీచైర్మన్ గుజ్జ దీపికా యుగంధర్ రావు, తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్ కుమార్, ఎంపీపీలు గుండగాని కవిత రాములు గౌడ్, కూరం మణి వెంకన్న కౌన్సిలర్లు శ్రీలత, ప్రియాలత, అనసూయ తదితరులు.పాల్గొన్నారు.

పద్మశాలి కాలనీలో..

రాఖీ పౌర్ణమి సందర్భంగా మున్సిపాలిటీ పద్మశాలి కాలనీ లో గల సంఘ భవనం నందు మాలిపురం పద్మశాలి సంఘం అధ్వర్యంలో గురువారం పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిద్ధాంతి కాశీ వేణు అయ్యగారు నేతృత్వం లో వేకువ జామునే 5:00 గం:లకు గణపతి పూజ,గాయత్రి మాత పూజ,మార్కండేయుని హెూమం నిర్వహించారు.అనంతరం పద్మశాలియులు సామూహికంగా యజ్ఞో పవితం (జంధ్యాలు) వేసుకున్నారు. .ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు మద్దూరి వెంకన్న,సంఘం సమన్వయ కర్త వంగరి బ్రహ్మం ,ఉపాధ్యక్షులు వంగరి సోమయ్య ప్రధాన కార్యదర్శి మద్దూరి ఉమేష్,కోశాధికారి కొక్కుల సోమ నర్సయ్య,కార్యవర్గ సభ్యులు,పుర ప్రముఖులు,సీనియర్ నాయకులు వంగరి సోమయ్య, ఎల్లే మల్లయ్య,మద్దూరి వెంకటయ్య,వైట్ల మురళి,గూడూరు రాజు,మద్దూరి గోవర్ధన్, మద్దూరి కృష్ణ మూర్తి,మద్దూరి రాములు, వంగరి సోమకృష్ణ,వంగరి సత్తయ్య,మద్దూరి శేషగిరి, ఎలే శ్రీనివాస్, మామిడాల వెంకన్న,దుస్సా వేణుగోపాల్,చిలుకామరి జయ రాములు,అమృతం రాజు, వెంగలి పాండయ్య, వెంగలి మధు,మంచే అంబదాసు, దుస్సా సోమయ్య, దుస్స ఆంజనేయులు,వంగరి వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : అన్నాచెల్లెళ్ల అక్క తమ్ముళ్ల అనురాగాలకు ఆప్యాయతలకు ప్రతీక రాఖీ పండుగ అని మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు నివాసంలో రాఖీ వేడుకలు నిర్వహించి మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు పలువురు మహిళలు కాంగ్రెస్ నాయకులకు హారతులు ఇచ్చి రాఖీలు కట్టారు. పట్టణ ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామంలో బొడ్రాయి పున ప్రతిష్టలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామదేవతల దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్ కర్రీ శివ సుబ్బారావు, చింతకుంట్ల మంగమణి, కోటిరెడ్డి, బాల్‌రెడ్డి, మాతంగి బసవయ్య, బాగ్దాద్, రవినాయక్ మహిళలు పాల్గొన్నారు.

చిలుకూరు : అన్నా చెల్లెల అనుబంధానికి రాఖీ పండగ ఒక వరం లాంటిదని గురువారం పలువురు కొనియాడారు. రాఖీ పండుగ సందర్భంగా పలువురు అన్న చెల్లెలు తెలిపిన వివరాల ప్రకారం ప్రతి సంవత్సరం వచ్చే రాఖీ పున్నమి సందర్భంగా ఎన్ని గొడవలు కొట్లాటలు పగలు ఉన్న రాఖీ పౌర్ణమి రోజు అన్ని మరిచిపోయి రాఖీ పౌర్ణమి రోజు అన్నా చెల్లెల అనుబంధంగా ఘనంగా నిర్వహించుకుంటామని తెలిపారు.

సూర్యాపేట : రాఖీ పౌర్ణమి సందర్భంగా గురువారం పట్టణంలోని 28 వ వార్డు జెజె నగర్ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ ఆధ్వర్యంలో జరిగిన రక్షాబంధన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, మాజి మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి పాల్గొన్నారు. వార్డులోని హిందూ, ముస్లిం మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని దామోదర్ రెడ్డి కి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింత మల్ల రమేష్, ఆలేటి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

జానయ్య చిత్రపటానికి రాఖీ కట్టిన మహిళలు

ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ వట్టే జానయ్య యాదవ్ చిత్రపటానికి మహిళలు రాఖీ కట్టి వారి ప్రేమ అభిమానాన్ని చాటుకున్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా గురువారం స్థానిక గాంధీ నగర్‌లోని జానయ్య నివాసానికి మహిళలు రాఖీలు పట్టుకుని పెద్ద ఎత్తున తరలివచ్చారు. కక్షగట్టిన మంత్రి అన్నయ్య జానయ్యపై ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ఏమి కాదని మహిళలు పేర్కొన్నారు. మంత్రి ఎలాంటి ఇబ్బందులు పెట్టిన రానున్న ఎన్నికల్లో వట్టే జానయ్య యాదవ్ ఎమ్మెల్యేగా గెలిచి తీరడం ఖాయమని తెలిపారు. అరాచకపు మంత్రికి హైకోర్టు తగిన బుద్ధి చెప్పిందని పేర్కొన్నారు. పోలీసులను పనిమనిషి లాగా వాడుకుందామని చూసిన మంత్రికి కోర్టు మొట్టికాయలలు వేసిందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా మంత్రి బుద్ధి తెచ్చుకోవాలని మహిళలు హెచ్చరించారు.ఈ సందర్భంగా పలువురు మహిళలు జానయ్య నివాసానికి ఉన్న గెట్ కు రాఖీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట

మద్దిరాల : అన్నాచెల్లెళ్ల అనురాగ బంధానికి అపురూప వేడుక రక్షాబంధన్. హిందూ సంప్రదాయ పండుగల్లో అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకున్నది రాఖీ పౌర్ణమి. ఏటా శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణిమను జంధ్యాల పౌర్ణిమ లేదా రాఖీ పౌర్ణిమ అంటారు. దీనినే సంస్కృతంలో రక్షికా పౌర్ణిమ అంటారు. రక్ష అనగా సంరక్షణ అని అర్థం.మండలంలోని అన్ని గ్రామాల్లో రాఖీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సుదూర ప్రాంతాలలో ఉన్న అక్క చెల్లెళ్ళు తమ సోదరులకు రాఖీలు కట్టి తమ మధ్య ఉన్న అనుబంధాన్ని తెలుపుకున్నారు,గ్రామాల్లో పండుగ వాతావరణం చోటు చేసుకుంది.

నూతనకల్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని ప్రజలు గురువారం రాఖీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక మండల కేంద్రానికి చెందిన ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డిలు స్థానిక ఎస్సై నరేష్ కి రాఖీ కట్టి సోదర భావాన్ని తెలిపారు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సోదరీమణులు తమ సోదరులకు రాఖీలను కట్టి, మధురమైన మిఠాయిలను తినిపించి తమ సోదరి సోదరీమణుల అనుబంధాన్ని పంచుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకుడు తదితరులు పాల్గొన్నారు.

చివ్వేంల : మానవ సంబంధాలను ప్రతిష్టం చేస్తూ సోదర ప్రేమకు ప్రతిరూపంగా నిలిచేది రక్షాబంధన్ రాఖీ.సాంప్రదాయ బద్ధమైన మానవ విలువలను మరింత ఉట్టి పడేలా చేస్తుంది. అమ్మాయిల పట్ల ఉన్మాదత్వం , విచక్షణ వంటి వెకిలి చేష్టలు , పెట్రేగి మానవతా విలువలు మంటగలుస్తున్న ప్రస్తుత యుగంలో రాఖి పౌర్ణమి తన విశిష్టతను చాటి చెబుతూ సోదర ప్రేమ ప్రతిష్టకు దోహదపడుతుంది. సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమిని మండల వ్యాప్తంగా గురువారం ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఏటా శ్రావణమాసంలో వచ్చే రాఖీ పర్వదినాన్ని కులమతాలకతీతంగా జరుపుకున్నారు..



నూతనకల్

తుంగతుర్తి : వెలకట్టలేని బంధాలను, వదులుకోలేని అనుబంధాలను,గుర్తుచేసే మధుర బంధమే రక్షాబంధనం అని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు అన్నారు. భారతీయ సంస్కృతీ, సాంప్రదాయానికి ప్రతిరూపంగా భావించే రక్షాబంధన్ వేడుకలను గురువారం జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఘనంగా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఎప్పుడు మహిళలకు అండగా ఉంటుందని వారి భద్రత రక్షణ సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని తెలిపారు.



నల్లగొండ కలెక్టరేట్

జిల్లా కలెక్టర్‌కు రాఖీ కట్టిన ఐసీడీఎస్ పీడీ కృష్ణవేణి

నల్లగొండ కలెక్టరేట్ : రక్ష బంధన్ పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉదయాదిత్య భవన్‌లో గురువారం జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ కు ఐసిడిఎస్ పిడి కృష్ణవేణి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఐ సిడిఎస్ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

వడ్డెర సంఘం మండల అధ్యక్షుడుగా మధు

నవతెలంగాణ- మోతే



మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామానికి చెందిన కుంచం మధు వడ్డెర సంఘం మండల అధ్యక్షుడు ఏకగ్రీవంగా ఎన్నికైనారు గురువారం మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు వద్ద ఆయన మాట్లాడుతూ వడ్డెర సంఘం అధ్యక్షులుగా ఎంపిక చేసిన సూర్యాపేట జిల్లా యూత్ అధ్యక్షులు వరికుప్పల నవీన్ ఆధ్వర్యంలో ఎన్నిక చేశారు రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ఐలమల్లు ఆదేశాల మేరకు ఎన్నిక ప్రకటించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వడ్డెర కులాల హక్కుల కోసం తన వంతు పోరాటం నిర్వహిస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ ఆలకుంట బాలకృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు ఆలకుంట్ల ఉపేందర్ జిల్లా యూత్ ఉపాధ్యక్షులు అంజి శివరాత్రి గోపి పాల్గొన్నారు.

నరేష్‌కు పరామర్శ

నవతెలంగాణ -తిరుమలగిరి

తిరుమలగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజ్ నరేష్ కాలు గాయంతో సికింద్రాబాద్ లోని సన్ షైన్ హాస్పిటల్ లో అడ్మిట్ అయి శస్త్ర చికిత్స చేయించుకుంటున్నారు .ఈ మేరకు గురువారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్ హాస్పిటల్ కి చేరుకొని వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తాటిపాముల గ్రామ శాఖ అధ్యక్షులు నాయిని కృష్ణ ,పార్టీ కార్యకర్తలు పరామర్శించారు.



ప్రత్యేక పూజలో పాల్గొన్న దామోదర్‌రెడ్డి

నవ తెలంగాణ -నూతనకల్

మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో ఇటీవల నిర్మించిన గ్రామ దేవత శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో మాజీ మంత్రి టిపిసిసి రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా ఆధ్యాత్మిక భావాన్ని కలిగి ఉండాలని అందరూ సోదర భావంతో మెలగాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం సత్యనారాయణ,లింగాల రామచంద్రయ్య,పసుల వెంకన్న,డాక్టర్ కృష్ణయ్య, లింగాల వెంకన్న,సత్తయ్య, సీతారాములు,పసుల లింగయ్య,అవిలయ్య, నారగాని యాకస్వామి,చిర్ర శ్రీనాథ్,అంజి,అశోక్,జనార్ధన్, మధు,మహేష్,లింగమూర్తి, వంశీ,రాములు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ -ఆలేరు రూరల్



మండలంలోని రాఘవపురం గ్రామంలో దండ రాజమ్మ కుమార్తె,మనీషా కి 1,00116 ఒక లక్ష నూట పదహారు రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కును గురువారం గ్రామ సర్పంచ్ బక్క రాంప్రసాద్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కరిక మల్లేష్ ,మాజీ ఎంపీపీ ఆరే స్వరూప, మండల నాయకులు పరిధి సంతోష్ కుమార్ ,వార్డ్ మెంబర్ శ్రీశైలం, మండల సెక్రెటరీ జనరల్ మల్లేశం ,యువజన నాయకులు ఉప్పాలి రాజు ,బాలరాజు ,నరేష్ ,శ్రీను, ప్రదీప్ ,జవాజి తదితరులు పాల్గొన్నారు.

పలువురికి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- వలిగొండ రూరల్

మొగిలి పాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొగిలిపాక పాపయ్య తల్లిగారైన మొగిలి పాక మల్లమ్మ బుధవారం మరణించారని తెలిసి కాంగ్రెస్ పార్టీ జిల్లానాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్ వారి కుటుంబానికి మొగిలిపాక గ్రామ శాఖ సమక్షంలో 10000రూపాయలు ఆర్థిక సహాయం గురువారం అందజేసారు. అదే విధంగా అనారోగ్యం తో బాధపడుతున్న చలిచీమల స్వామి 5000రూపాయలు, ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురై మరణించిన బోల్లుల నర్సింహ కుటుంబాన్ని పరామర్శించి 5000రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య గౌడ్. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మామిడి సత్తిరెడ్డి ,యాస అంజిరెడ్డి,రచ్చ. యాదగిరి,నరేందర్ చారి, జదిగే నర్సింహ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ దెబ్బకు కుదేలైన.. చిరు వ్యాపారులు



- వెలవెలబోయిన రాఖీల షాపులు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

రాఖీ పౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని ఆలేరు పట్టణంలో చిరు వ్యాపారులు అన్న , చెల్లెలు, అక్క, తమ్ముళ్లు కట్టుకునే రాఖీలు అమ్మకానికి, రెండు నుండి, మూడు రోజుల ముందే దుకాణ సముదాయాలు తెరుస్తారు. ఈసారి ఆలేరు పట్టణంలో దుకాణాలు అడుగడిగిన వెలిసినప్పటికీ కొనుగోలు మాత్రం లేక షాపులు వెలవెలబోయాయి. ఈ ప్రధాన కారణం రాఖీ ఆన్‌లైన్ మార్కెట్ ప్రవేశించడంతో ప్రజలు ఆన్‌లైన్‌లోనే కొనుగోలు చేసేందుకు మక్కువ చూపారు. బయట మార్కెట్ కంటే ఆన్‌లైన్‌లో రాఖీలకు ధరలు తక్కువగా ఉండడం ప్రధాన కారణమని మహిళలు చెబుతున్నారు.బహిరంగ మార్కెట్లో ఐదు రూపాయల నుండి 10 ,20, 50 , 100 , 500,1000, 2000 3000, 10000 రుపాయల వరకు, వివిధ డిజైన్లలో ఉన్నవి , ఆన్‌లైన్‌లోనే ఎక్కువగా వరకు అమ్మకాలు జరిగాయి. వారి ఫోటోతో పాటు రాఖీ కట్టేందుకు ముందుగానే రాఖీలను ఆర్డర్ చేశారు.

మార్కెట్లో కొనుగోలు తగ్గడానికి ఇది ఒక ప్రధాన కారణమని దుకాణ యజమానులు చెబుతున్నారు. ఈ సంవత్సరం అమ్ముడుపోని రాఖీలు తిరిగి వచ్చే సంవత్సరం వరకు భద్రంగా కాపాడుతూ వచ్చే రాఖీ పౌర్ణమి వరకు భద్ర పరచాల్సి ఉంటుంది. ఆన్లైన్ మార్కెట్ కారణంగా వ్యాపారం సరిగా జరగలేదని స్థానికంగా రాఖిల అమ్మకాలు నిర్వహిస్తున్న వారు చెబుతున్నారు.

స్వీట్ షాప్ లకు భలే గిరాకి

రాఖీ సందర్భంగా పట్టణంలోని స్వీట్ షాప్‌ల్లో స్వీట్లు అధికంగా కొనుగోలు చేశారు. హైదరాబాదు ఇతర ప్రాంతాల నుండి వచ్చిన మహిళలు ఆలేర్ పట్టణంలోనే మార్వాడి షాపులలో స్వీట్లు కొనుగోలు చేశారు. మైసూర్ పాక్, బాదుషా, జిలేబి, కలఖాన్,లడ్డు, డ్రై ఫ్రూట్స్ లడ్డు, రవ్వ లడ్డు, కొవా, మహిళలు కొనుగోలు చేశారు. కేజీ మిఠాయి కి 400 రూపాయల నుండి 600 రూపాయల వరకు చొప్పున అమ్మకాలు చేశారు.

అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

నవతెలంగాణ- మోత్కూరు



ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు, చేతి వృత్తిదారులకు రూ.లక్ష, గృహలక్ష్మి పథకాలను అర్హులైన పేదలందరికీ అమలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో సీపీఎం గ్రామశాఖ అధ్వర్యంలో ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలను కలసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందడం లేదని, రాజకీయ నాయకుల జోక్యంతో పైరవీ కారులకు, అన్నివిధాలా ఆర్థికంగా ఉన్న వారి అనుచరులకే అమలు చేస్తున్నారని ఆరోపించారు. అసలైన పేదలకు పథకాలు అందించటంలో విఫలమయ్యారని విమర్శించారు. గ్రామాల్లో ఇళ్లు లేని పేదలు ఎంతోమంది ఉన్నారని, అలాంటి వారికి గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని కోరారు. రాజకీయ జోక్యం అరికట్టి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన పేదలను ఎంపిక చేయాలని, అప్పుడే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి గంగయ్య, చింతకింది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, అడెపు అంజమ్మ, అడెపు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి

- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ -ఆలేరు రూరల్



దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పెట్రోల్ ,డీజిల్ ధరలు అధికంగా మండుతున్నప్పటికీ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కొల్లూరు గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ సామాన్యుని నడివిడిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందన్నారు ఇంటికి ఒక్క వాహనం కచ్చితంగా ఉన్న ఈ రాష్ట్రంలో పెట్రోల్ డీజిల్ ధరలు అధికంగా ఉండడంతో ప్రయాణం చేయాలంటే పెట్టుబడి భారంగా మారిందన్నారు గ్యాస్ ధర తగ్గించాలని గతంలో కాంగ్రెస్ పార్టీ రాస్తారోగాలు నిరాహార దీక్ష ల ఫలితంగానే ఈరోజు ఉజ్వల గ్యాస్ 400 రూపాయలు తగ్గించడం కేవలం కాంగ్రెస్ పార్టీ చేసిన ధర్నాల ఫలితంగానే తగ్గించిందన్నారు .కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 500 రూపాయలకే గ్యాస్ ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కిసాన్ ఉపాధ్యక్షుడు గాజుల దశరథ ,గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి ,మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య ,నాయకులు గణేష్, రంగయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల పనులను పరిశీలించిన కౌన్సిలర్లు

నవతెలంగాణ- భూదాన్‌పోచంపల్లి

పోచంపల్లి అభివృద్ధి చేసేందుకు భువనగిరి శాసనసభ్యులు శేఖర్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని గతంలో జరగని అభివృద్ధి ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో పోచంపల్లి ఎంతో అభివృద్ధి జరిగిందని మున్సిపల్ వార్డు 4, 7,8,11,12 వార్డుల కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి , గుండు మధు, సామల మల్లారెడ్డి కుడికల అఖిలబలరాం, దేవరాయకుమార్ అన్నారు. పోచంపల్లి గాంధీ విగ్రహం నుండి రేవనపల్లి చౌరస్తా వరకు మంజూరైన రూ.2కోట్ల 19 లక్షల రూపాయల బీటీ రోడ్డు సీసీ రోడ్డు పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి మున్సిపల్ పాలకవర్గం తరపునమున్సిపల్ గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-త్రిపురారం

మర్రిగూడ గ్రామానికి చెందిన సైదాచారి ఇటీవల బ్రెయిన్ ట్యూబర్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున బిట్టు అంజి టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి తెలియపరచగా ఈ విషయం తెలుసుకున్న కుందూరు రఘువీర్ తక్షణమే స్పందించి 1,50,000 ఆర్థిక సాయం ప్రకటించారు. ఓమ్ని హాస్పటల్ ఎండితో మాట్లాడి డిస్కౌంట్ ఇవ్వాలని, మంచి చికిత్స అందించాలని కోరారు. అనంతరం సైదాచారి కుటుంబం కుందూరు రఘువీరారెడ్డి కుటుంబానికి ఎల్లప్పుడు తోడుగా ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు.

రాజకీయ శంఖారావం పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఆలేరు పట్టణ కేంద్రంలోని సిల్క్ నగర్ కాలనీలో, పద్మశాలి సంఘం, పట్టణ అధ్యక్షులు బింగి నరసింహులు ఆధ్వర్యంలో ఈ నెల3న సరూర్ నగర్ లో జరిగే పద్మశాలి రాజకీయ శంఖారావం పోస్టర్ ను, పద్మశాలి కుల బంధువుల సమక్షంలో ఆయన ఆవిష్కరించారు. పద్మశాలి ఐక్యత చాటడం కోసం 3న హైదరాబాదులో జరిగే పద్మశాలి రాజకీయ శంఖారావం సభను విజయవంతం చేయాలని పద్మశాలి కుల బాంధవులకు ఆయన పిలుపునిచ్చారు.చట్టసభల్లో మనకు రావాల్సిన వాటా కోసం పోరాటం చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్క పద్మశాలి బిడ్డపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బేతి రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశికంటి శ్రీనివాస్, మాజీ ఇన్చార్జ్ సర్పంచ్, దాసి సంతోష్, యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు చింతకింది మురహరి, శ్రీ కళాతరంగిణి, బాపూజీ మహాత్మాగాంధీ విగ్రహ వ్యవస్థాపకులు చింతకింది రామానుజం తదితరులు పాల్గొన్నారు.

‘బీసీ బంధు బీఆర్‌ఎస్‌వారికేనా’

నవతెలంగాణ -ఆలేరు రూరల్



ఇటీవలబీ ఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన బీసీ బందు పథకం అధికార పార్టీ నాయకులకే ఇచ్చారని యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండపల్లి మహేష్ మండిపడ్డారు. గురువారం మండలంలోని కొలనుపాక గ్రామంలో జైన్ మందిర్ ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీ బందు అధికార పార్టీ నాయకులకు గతంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చిన వారికి ఆర్థికంగా ఉన్నవారు గవర్నమెంట్ కాంట్రాక్టు ఉద్యోగం చేస్తున్న వారికి గ్రామంలో లేకున్నా హైదరాబాదులో ఉన్నటువంటి వారికి బి సి బంద్ ఇవ్వడం ఎంతవరకు నిజమని ఆవేదన వ్యక్తం చేశారు బీసీ పేద ప్రజలకు ఏ బందు ఇవ్వడం లేదు పేదవాళ్లు పేదవారిగానే మిగిలిపోతున్నారన్నారు రాబోయే ఎన్నికల్లో అధికార పార్టీకి బీసీ పేద ప్రజలు సరైన గుణపాఠం చెప్పి కేసీఆర్ ను గద్దె దింపడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు చీర బోయిన మధు, పుట్టి సాయి, దేగల చందు, ఊదరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

- భువనగిరి ఎమ్మెల్యే కు రాఖీ కట్టిన ఎంపీపీ

నవతెలంగాణ- భువనగిరిరూరల్

జిల్లా వ్యాప్తంగా రాఖీ పర్వదిన దినోత్సవాన్ని గురువారం అన్నా చెల్లెలు, అక్కా తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు. అనుబంధానికి ఆత్మీయతకు భరోసానిచ్చే రక్ష రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భువనగిరి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్ భువనగిరిలో ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డికి రాఖీ కట్టి , శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం నాలుగు గంటలకు మహిళలు దేవాలయాలు నిర్వహించారు. హైదరాబాదులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దుర్గపతి చంద్రమ ఎమ్మెల్యేకు రాఖీ కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరాల వెంకటస్వామి యాదవ్, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయగిరిలోని సహృదయ అనాథ వృద్ధాశ్రమం" నిర్వాహకులు



భువనగిరిరూరల్

యాకూబీచోటు ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా గురువారం ఆశ్రమంలోని వృద్దులకు "రాఖీ కట్టి" పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమంలోని అమ్మలు,తాతలకు రాఖీలు కట్టి వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

కుంభంకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్



బొమ్మలరామారం

రాఖీ పండుగ శుభ సందర్భంగా భువనగిరి పట్టణానికి చెందిన బెండ శ్రీకాంత్ కుటుంబ సభ్యులు, అనాజీపూర్ గ్రామానికి చెందిన అశోక్ కుటుంబ సభ్యులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసంలో వారికి రాఖీలు కట్టి తమ ప్రేమాభిమానాలని పంచుకునారు. ఈ కార్యక్రమంలో నమాత్ పల్లి గ్రామ సర్పంచ్ ఏలామల శాలిని జంగయ్య యాదవ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి, లింగోజిగూడెం, లక్కారం, తాళ్లసింగారం, లింగారెడ్డిగూడెం గ్రామాల్లో గురువారం రాఖీపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే మహిళలు, యువతులు అన్నదమ్ముళ్లకు రాఖీలు కట్టి స్వీట్లు పంపిణీచేశారు. దేవాలయాల వద్ద ఉదయం నుండే పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని మల్యాల గ్రామంలో బీఆర్ఎస్, మండల అధ్యక్షులు పొలగొని వెంకటేష్



చౌటుప్పల్

గౌడ్, పోలగొని కరుణాకర్ గౌడ్, ఘనంగా రాఖీలు పండుగ జరుపుకున్నారు. ఈ కార్యకరమాలో సోదరి మహేశ్వరి, దేవి భవాఘనంగా రాఖీలు పండుగని, పారిజాత, దీప్తి, హిమబిందు గౌడ్, విశ్వతేజ గౌడ్, హర్షవర్ధన్ గౌడ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్ : చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో గురువారం శివాజీ యువజన సంఘం అధ్యక్షులు దండు మల్కాపురం గ్రామపంచాయతీ వార్డు సభ్యులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్ కు అక్కాచెల్లెళ్ల రాఖీలు కట్టారు.అనంతరం మండల ప్రజలకు రాఖీ శుభాకాంక్షలు తెలియజేశారు. రక్షాబంధన్ అంటే అక్క చెల్లె తమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలు పంచడమే రక్షాబంధన్.

ఆలేరుటౌన్: రాఖీ పౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని ఆలేరు శాసన సభ్యురాలు రాష్ట్ర ప్రభుత్వ విప్పు గొంగిడి సునీత,ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి,మాజీమంత్రి మోత్కుపల్లి నరసింహులు, సీపీఐ(ఎం), సీపీఐ జిల్లా కార్యదర్శిలు ఎండి.జహంగీర్, గోధ శ్రీ రాములు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు బండ్రు శోభారాణి, మాజీ శాసనసభ్యులు, జిల్లా జెడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్యగౌడ్, ఏపీసీసీ రాష్ట్ర కార్యదర్శిలు జనగామ ఉపేందర్ రెడ్డి, బీర్ల ఐలయ్య, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదగాని హరిశంకర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పడాల శ్రీనివాస్ నియోజకవర్గ ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. మాచర్ల అక్క తమ్ముళ్ల అనుబంధము వెల కట్ట లేనిదని కొనియాడారు.

గొంగిడి నిలయంలో రాఖీ పౌర్ణమి వేడుకలు

ఆలేరు బిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు ఇస మహేశ్వర ఆధ్వర్యంలో గురువారం గొంగిడి నివాసంలో , పలువురు మహిళలు, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి నీ కలసి రాఖీ కట్టారు. అనంతరం రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో , మాజీ ఎంపీపీ క్యాసగల్ల .అనసూయ, ఆలేటి.అరుణ, నాగమణి, మందుల.విజయ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి పార్లమెంటు సభ్యులు, కోమటిరెడ్డి, వెంకటరెడ్డికి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ సిసిఎల్



వలిగొండరూరల్

రాష్ట్ర కన్వీనర్ నీలం వెంకటస్వామితో కలిసి గురువారం హైదరాబాదులో వెంకటరెడ్డి నివాసం వద్ద రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి పద్మకు కృతజ్ఞతలు తెలిపారు.

వలిగొండరూరల్ : మండల పరిధిలోని లోతుకుంట కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్,విద్యార్థులకు రాఖీలు,స్వీట్లు పంపిణీ చేసి రాఖీ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం విద్యార్థులు ఎస్ఐ ప్రభాకర్ కు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు.ఈ సందర్భంగా ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్ మాట్లాడుతూ రాఖీ పండుగ అన్నాచెల్లెళ ,,అక్క తమ్ముళ్ళ అనుబంధాలను బలోపేతం చేస్తుందన్నారు. సోదరి సోదరిమనుల మధ్య ఉండే అనుబంధానికి,ప్రేమానురాగాలను అద్దం పట్టే పండుగ కావడంతో మానవ సంబంధాలు పెరగడానికి రక్ష బందనం



ఆలేరుటౌన్

నిలుస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి : అన్నాచెల్లెళ్లు అక్క తమ్ముళ్లు మధ్య ఆప్యాయతగా ఎన్నైలైనా చెదరని బంధం రక్షబంధన్ నిలుస్తుంది



భూదాన్‌పోచంపల్లి

చిన్నారులు పాఠశాలలో బుధవారం రాఖీ కట్టి సెలబ్రేషన్ ఘనంగా నిర్వహించుకున్నారు ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు ఆప్యాయతగా జరుపుకున్నారురాఖీ పండుగ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో సమూహకగాయత్రి దారని గాయత్రి యజ్ఞములక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో రాఖి పండుగ ఘనంగా నిర్వహించారు పోచంపల్లి ప్రధాన వీధులలో స్వీట్ షాప్ లలో దుకాణాలలో రాఖీలు కొనుగోలు చేయడం పండుగ వాతావరణం కనిపించింది .

అర్వపల్లి : అన్నా చెల్లెలు అపురూప బంధమైన రాఖీ పౌర్ణమి వేడుకలు మండలంలో అత్యంత ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో రాఖీ పౌర్ణమి నిర్వహించుకున్నారు. విద్యార్థులు జెడ్పిటిసి దవల వీరప్రసాద్ యాదవ్ కు రాఖీ కట్టారు. పాఠశాల వేడుకలను నిర్వహించుకున్నారు మండల కేంద్రంలోని కొంచమంత గ్రామంలో ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నరసయ్య యాదవ్ వారి కుటుంబంలకి రాఖీ కట్టారు .

మరుద్వతి మద్దెలమ్మ బోనాలు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గురువారం పద్మశాలీల ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ మరుద్వతి మద్దెలమ్మ అమ్మవారి బోనాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనమెత్తుకొని శివసత్తుల విన్యాసాలు, డప్పు చప్పుళ్లతో గ్రామ పురవీధులగుండా ఆటపాటలతో ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలోని బొడ్రాయి, గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్లు బొడిగె అరుణబాలకృష్ణగౌడ్, తాడూరి శిరీషపరమేశ్, దేవాలయకమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు గోశిక స్వామి, గోశిక కరుణాకర్, గుర్రం నర్సింహా, గోశిక రవీందర్, గంజి రామచంద్రం, జెల్ల నర్సింహా, బాల్యం చంద్రయ్య, వనం రాజు, గోశిక రాజేందర్, నల్ల రమేశ్, కోడి వనిత, వనం జయశ్రీ పాల్గొన్నారు.

డాక్టర్ బోయిని విజయప్రసన్నకు సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణానికి చెందిన బోయిని ముత్యాలు-లక్ష్మీ దంపతుల కూతురు డాక్టర్ బోయిని విజయప్రసన్నకు తెలంగాణ రాష్ట్రంలో పీజీ పీడియాట్రిక్స్ మెడికల్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించినందుకు గురువారం పట్టణకేంద్రంలో 18వ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి శైలజభాస్కర్ పూలమాలలు, శాలువాలు, మెమోంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ హైద్రాబాద్‌లోని నిలోఫర్ ప్రభుత్వ దవాఖానాలో విధులు నిర్వహిస్తున్నందుకు ఈ ప్రాంతానికి ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో కాసోజు గోవర్ధనచారి, లింగాచారి, గుర్రం వెంకటేశం, చింతల సాయిలు, మెట్టు రామచంద్రారెడ్డి, ఓర్సు రాజు, కాసోజు మధు, కిరణ్, కుంటల శశికాంత్ పాల్గొన్నారు.

మైనార్టీ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షునిగా ఎండి .ఇంతియాజ్ అహ్మద్

నవతెలంగాణ- భువనగిరిరూరల్

భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక రహదారి బంగ్లాలో మైనార్టీ జర్నలిస్టు జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. సీనియర్ జర్నలిస్టు మహమ్మద్ ఖాజా భాయ్, మొహమ్మద్ ఇబ్రహీం ఆధ్వర్యంలో మైనార్టీ జర్నలిస్టు ఫెడరేషన్ నూతన జిల్లా కమిటీ అధ్యక్షులుగా మహమ్మద్ ఇంతియాజ్ హైమద్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని మైనార్టీల జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని వారి సంక్షేమ అభివృద్ధి కోసం ఎల్లవేళలా పనిచేస్తానని తెలిపారు . మైనార్టీ జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు . జిల్లా గౌరవ అధ్యక్షునిగా మహమ్మద్ ఖాజా,జిల్లా గౌరవ సలహాదారులుగా మహమ్మద్ ఇబ్రహీం, ప్రధాన కార్యదర్శిగా చిన్నబత్తిని మత్యాస్ , కోశాధికారిగా మహమ్మద్ ఖాజా పసియొద్దీన్, ఉపాధ్యక్షులుగా నల్ల వేణు, మొహమ్మద్ షానూర్, ఇస్తియాక్ అహ్మద్, సుజావుద్దీన్, సహాయ కార్యదర్శులుగా షేక్ రషీద్, భైరపాక సీరిల్, అబ్దుల్ రెహమాన్ , మహమ్మద్ ఫిరోజ్ , మహమ్మద్ భాయ్,ప్రచార కార్యదర్శులుగా జాకీర్ హుస్సేన్, సయ్యద్ జహంగీర్ , జిల్లా కార్యవర్గ సభ్యులుగా మహమ్మద్ ఇసాక్, మిస్బా ,మహమ్మద్ అమ్జాద్, మహమ్మద్ నజీబ్ , మహమ్మద్ గౌస్, మొహమ్మద్ ఖాసిం, షేక్ ఉస్మాన్, షేక్ అజీజ్, మొహమ్మద్ ఉస్మాన్, మహమ్మద్ యూసుఫ్ , షేక్ బురాన్, జె విజయరాజు, మహమ్మద్ రషీద్, మొహమ్మద్ షాకీర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
శుక్రవారం | సెప్టెంబర్ 01,2023 | www.navatelangana.com

'పద్మశాలిల సమస్యలను పరిష్కరించాలి'

నవతెలంగాణ-మిర్యాలగూడ

పద్మశాలిల సమస్యలు పరిష్కరించాలని పద్మశాలి సంఘం స్టీరింగ్ కమిటీ కన్వీనర్ భవాండ్ల పాండు, కో కన్వీనర్ రాపోలు వెంకటేశ్వర్లు కోరారు. గురువారం సంఘం భవనంలో రాఖీ పండుగ సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కండేయ స్వామి గుడి కోసం సుమారు 20 గుంటల భూమిని కేటాయించాలని కోరారు. ప్రభుత్వ స్థలం గుర్తించి కేటాయించాలని కోరారు. దీనికోసం త్వరలోనే ఎమ్మెల్యే భాస్కర్ రావును కలిసి విన్నవించకోనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చెరుపల్లి చంద్రమౌళి, గంజి యాదగిరి, పంచాయతీ కమిటీ సభ్యులు మిర్యాల చంద్రమౌళి, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు నామిని సోమయ్య, ప్రధాన కార్యదర్శి జెల్లీ బిక్షం, కోశాధికారి రామప్రసాద్, స్టీరింగ్ సభ్యులు చిలుకూరి బాలు, కేమా వెంకటేశం, చిలుకూరి శ్యామ్, రాంబాబు, ముసరం వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

ఎరుకల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

- కండెల వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ఎరుకల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించాలని ఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కండెల వెంకటేశ్వర్లు కోరారు. ఎరుకల హక్కుల పోరాట సమితి 26వ వార్షికోత్సవాన్ని నాగార్జునసాగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆరెస్ రాష్ట్ర నాయకులు సాదం సంపత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కండెల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాగార్జునసాగర్‌లో దశాబ్దాల కాలంగా ఎరుకలలు నివాస గృహాలు ఇతర సౌకర్యాలు లేకుండా కాలం గడుపుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఎరుకలకు డబల్ బెడ్ రూమ్ కేటాయించాలని, అదేవిధంగా ప్రత్యేక నిధులను కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, శంకరయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, సత్యనారాయణ, విక్రం, రాహుల్, కాటు కృష్ణ, బీఆర్ఎస్వి నాయకులు బషీర్, వైస్ చైర్మెన్ బిన్నీ, కౌన్సిలర్లు రామకృష్ణ, రమేష్ జి, మంగ్తానాయక్ తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ వ్యాధి నివారణకు చర్యలు చేపట్టాలి

- రక్త సేకరనకు నెలకు 20 క్యాంపులు నిర్వహించాలి
- మర్రిగూడలో రీ హ్యబిటేషన్ ఓపెన్ చేయాలి
- కలెక్టర్ కర్ణన్



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కాబోయే రెండు నెలలు డెంగ్యూ, సీజనల్ జ్వరాలు వ్యాపించే అవకాశం ఉన్నందున వైద్యులు చికిత్స తో పాటు,వివిధ శాఖల సమన్వయతో పనిచేసి నివారణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ..కర్ణన్ అన్నారు. జ్వరంతో వచ్చిన రోగులకు డెంగ్యూ రాపిడ్ కిట్ ద్వారా పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ల ను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉదయా దిత్య భవన్ లో వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పీహెచ్‌సీలకు డెంగ్యూ రాపిడ్ టెస్ట్ కిట్‌లు సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. పీహెచ్‌సీల వారీగా జ్వర కేసులు ఎన్ని వచ్చాయి, డెంగ్యూ రాపిడ్ కిట్ టెస్ట్ ఎంత మందికి చేశారని తెలుసుకున్నారు. డెంగ్యూ రాపిడ్ టెస్ట్ ద్వారా డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు.ప్రయివేట్ హాస్పిటల్ ద్వారా ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి బ్లడ్ శాంపిల్స్ పంపించి నిర్ధారణ అయిన తర్వాత డెంగ్యూ పాజిటివ్‌గా ప్రకటించాలని తెలిపారు. అన్ని ప్రైవేట్ ఆస్పత్రులు శాంపిల్స్ పంపించేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారినీ ఆదేశించారు. నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలో వార్డు వారీగా టీమ్‌లు ఏర్పాటు చేసి దోమల నివారణకు పాగింగ్, స్ప్రేయింగ్, నీరు నిలవ లేకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు.

వికలాంగుల పెన్షన్ కోసం అంగవైకల్యం నిర్ధారణకు తమ పరిధిలో ఉన్న అంగ వైకల్యం కలిగిన వారిని సదరం క్యాంప్‌కు పంపెలా అవగాహన కలిగించాలని మహిళా శిశు సంక్షేమశాఖ సూపర్వైజర్‌లను ఆదేశించారు. ఆర్థోపెడిక్,కంటి సంబంధిత,వినికిడి లోపం,మానసిక రోగులు,బుద్ధి మాంద్యం,పెరాలిసిస్, మస్క్యులర్ డిస్ట్రోఫీ సంబంధిత వారిని మీ సేవ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని,సెప్టెంబర్ 2 వ తేదీ మీ సేవ స్లాట్ బుక్ చేసుకుని సంబంధిత తేది లో ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి హాజరు కావాలని కలెక్టర్ సూచించారు. బ్లడ్ బ్యాంక్ నిల్వలు సమీక్షించి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ రక్తం సేకరణకు ప్రతి నెల 20 క్యాంప్ లు నిర్వహించాలని,ప్రతి రెండు నెలలకు పీహెచ్‌సీ పరిధిలో క్యాంప్ నిర్వహించాలని ఆదేశించారు. ఫ్లోరోసిస్ కేసులు జిల్లాలో 42 ఉన్నాయని,అంగ వైకల్యం లేదని,జాయింట్ పెయిన్స్ మాత్రమే ఉన్నట్లు డాక్టర్ లు వివరించారు. మర్రిగూడ పీహెచ్‌సీలో ఫ్లోరో సిస్ రీ హ్యబ్లి టేషన్ సెంటర్‌ను తిరిగి ఓపెన్ చేయాలని ఆదేశించారు. పోషకాహార లోపం బరువు, ఎత్తు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలోని ఎన్ఆర్‌సీ సెంటర్‌కు పంపించాలని ఆదేశించారు. జిల్లాలో 74 మందిని గుర్తించి 32 మందిని ఎన్ఆర్‌సీ సెంటర్ కు పంపించినట్లు తెలిపారు. డాక్టర్‌లు, ఐసీడీఎస్ సిబ్బంది గుర్తించిన వారిని ఎన్ఆర్‌సీ సెంటర్‌కు పంపించాలన్నారు. ఆరోగ్య మహిళా కేంద్రంల ద్వారా ఆరు నియోజకవర్గాలలో ప్రతి మంగళ వారం ఎంతమందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు సమీక్షించి.పి.హెచ్.సి.పరిధి లోని మహిళా ప్రజా ప్రతినిధులు,మహిళా ఉద్యోగులు అందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారిని జిల్లా ప్రభుత్వ కేంద్ర ఆసుపత్రికి పంపాలని అన్నారు. పీహెచ్‌సీలల్లో ఏఎన్‌సి చెకప్‌కు వచ్చే 4,298 గర్భిణీ లకు భోజనం అందించినట్లు, మహిళా శిశు సంక్షేమ శాఖ,వైద్య శాఖ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.ఈ సమావేశం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండల్‌రావు, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ మాత్యు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లచ్చు నాయక్, మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణ వేణి తదితరులు ఉన్నారు.

మత్స్య బెంగ..

- పోస్తారా..? మానేస్తారా..?
- నేటికీ మొదలుకాని చేపపిల్లల పంపిణీ
- అదును దాటుతున్నా.. చలనం లేని అధికారులు
- అయోమయంలో ఉమ్మడి జిల్లా మత్స్యకారులు
- కొండంత లక్ష్యం.. గోరంత ప్రయోజనం

ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా చేపపిల్లల పంపిణీ మచ్చుకైనా కన్పించడం లేదు. మత్స్యకారులను ఆర్థికంగా పరిపుష్టి చేయాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా చేపపిల్లలను పంపిణీ చేయాలని నిర్ణయించింది. అందులో భాగంగానే రూ.కోట్లు వెచ్చించి.. ఏటా చెరువులు, కుంటలు, జలాశయాల్లో ఉచితంగా చేపపిల్లలను విడుదల చేస్తోంది. అయితే ఈ యేడు అదును దాటినా.. అధికారులు ఆరంభ శూరత్వం అన్న చందంగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేయలేదు. సరికదా.. ఈ యేడు చేపపిల్లలను పోసే ఉద్దేశం ఉందా..? లేదా..? అన్న అనుమానాలు లేకపోలేదు. ఇప్పటికే చాలా జిల్లాల్లో చేపపిల్లల పంపిణీ కార్యక్రమం షురూ కాగా, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మాత్రం మచ్చుకైనా కానరావడం లేదు.



.నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి:

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో దాదాపు 2150 చెరువులు ఉండగా, వాటిలో 13.10 కోట్ల చేపపిల్లలను పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కాగా దీనికి సంబంధించిన టెండర్లు జూన్ చివరలో మొదలై.. జూలై మొదటివారానికి ప్రక్రియ కంప్లీట్ కావాలి. కానీ ఈ ఏడాది ఆగస్టు నెల ముగుస్తున్నా.. నేటికీ టెండర్ల ప్రక్రియను ఫైనల్ చేయకపోవడం కొసమెరుపు. ఇదిలావుంటే.. నల్లగొండ జిల్లాలో 1452 చెరువులు ఉండగా, వీటి పరిధిలో 186 మత్స్య సహకార సంఘాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 850 చెరువులు ఉంటే.. 142 మత్స్య సహకార సంఘాలు, యాదాద్రిభువనగిరి జిల్లాలో 950 చెరువుల పరిధిలో 98 మత్స్య సహకార సంఘాలు ఉండడం గమనార్హం.

నాణ్యతలో అక్రమాల పర్వం..

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గత ఏడాది పోసిన చేపపిల్లల పంపిణీ విషయంలో తీవ్ర అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ప్రధానంగా సూర్యాపేట జిల్లా పరిధిలోని పలు చెరువుల్లో పోసిన చేపపిల్లలు సరిగ్గా సైజు లేవంటూ మత్స్యకార సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. నాగారం మండలంలోనైతే ఏకంగా సైజు లేని చేపపిల్లలు బలవంతంగా పోస్తున్నారంటూ నిరసనకు దిగిన దాఖాలాలు లేకపోలేదు. నిజానికి చెరువులు, కుంటలు, చిన్ననీటి వనరుల్లో పోసే చేపపిల్లల సైజు 30 ఎంఎం నుంచి 40 ఎంఎం సైజు వరకు ఉండాలి. కానీ గతేడాది పంపిణీ చేసిన చేపపిల్లల సైజు 20 ఎంఎం మించలేదని అప్పట్లో మత్స్యకార సంఘాలు గతంలో చేపపిల్లల గగ్గోలు పెట్టాయి.

రాజకీయ ఒత్తిళ్లతో అధికారుల మౌనం..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ పరిధిలో పంపిణీ చేస్తోన ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమం కొంతమంది అక్రమార్కులకు వరంలా మారింది. చేపపిల్లల టెండర్లను దక్కించుకోవడం దగ్గరి నుంచి చేపపిల్లలను విడుదల చేసేంత వరకు రాజకీయ జోక్యం పెరిగిపోయింది. టెండర్లను ఎవ్వరికీ కట్టబెట్టాలనే విషయాన్ని సైతం ప్రజాప్రతినిధులు, వారి అనుచరులు నిర్ణయించే వరకు పరిస్థితి వచ్చింది. తమను కాదని టెండర్లు దక్కించుకున్న వారిని కుంటిసాకులు చెప్పి టెండర్లు రద్దు చేయించిన దాఖలాలు లేకపోలేదు. ఇదిలావుంటే.. చేపపిల్లలను అదునులోపు చెరువుల్లో పోయకుంటే.. పిల్లల్లో ఎదుగుదల లోపించి.. మత్స్యకారులు నష్టపోయే ప్రమాదం లేకపోలేదు.

గనుల విస్తరణ, క్రమబద్ధీకరణకు పూర్తిమద్దతు

- సమస్యల పరిష్కారానికి పరిశ్రమల యజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేస్తాం
- మినరల్ ఫండ్స్ నామ్స్ ప్రకారం కేటాయిస్తున్నాం
- వికలాంగులకు అవకాశం కల్పించాలి : కలెక్టర్ వెంకట్రావు
- వేలాదికమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం
- మైహోమ్ సిమెంట్ సంస్థప్రతినిధి మునగాల రామ్మోహన్‌రావు





నవతెలంగాణ-మఠంపల్లి

మైహోమ్ సిమెంట్స్ గనుల విస్తరణకు, కనుమబద్ధీకరణకు గురువారం చౌటపల్లి గనుల ప్రదేశంలో ప్రజాభిప్రాయ సేకరణ కలెక్టర్ వెంకట్రావు అధ్యక్షతన నిర్వహించారు. ఒకేరోజు మూడు భాగాలకు సంబంధించి ప్రజాప్రతి సేకరణ చేపట్టేందుకు ప్రకటన జారీచేయగా ఒకేరోజు మూడు ఎలా చేపడతారని పలువురు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టువారు వేరువేరు చోట్ల కాకుండా ఒకేచోట వెంట, వెంటనే అభిప్రాయాలు తీసుకోవాలని ఆదేశించడంతో అందుకనుగుణంగా పర్యావరణశాఖ ప్రజాభిప్రాయ సేకరణ ఒకేచోట నిర్వహించారు. మొదటగా చౌటపల్లి సున్నపురాయి గని 2 కు సంబంధించి సాలిన 2.846 మిలియన్ టన్నుల నుండి 5.582 మిలియన్ టన్నులకు గని 156 హెక్టార్ల నుండి 586 హెక్టార్లకు పెంచుటకు అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఇందులో 21 మంది తమ అభిప్రాయాలను విస్తరణకు అనుకూలంగా మాట్లాడారు. 63 మంది పర్యావరణ శాఖకు, 18 మంది రాతపూర్వకంగా తమ అభిప్రాయాలను తెలిపారు. రెండవ దఫా చౌటపల్లి సున్నపురాయి గని సాలీనా1.82 మిలియన్ టన్నులు 2.17 మిలియన్ టన్నులు కనిపిస్తేను 262, 247 హెక్టార్లలో ప్రస్తుతం సున్నపురాయి తీస్తున్నారని, రెండు గనులు క్రమబద్ధీకరణ చేసేందుకు అభిప్రాయాలు సేకరించారు. ఇందులో 23 మంది పాల్గొని విస్తరణకు అనుకూలంగా మాట్లాడారు. 51 మంది పర్యావరణ శాఖకు, 53 మంది అభిప్రాయం సేకరించిన సందర్భంగా తమ అభిప్రాయాలు రాతపూర్వకంగా తెలియపరుంచారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉమ్మడిగా ఉన్న పలు సమస్యల పరిష్కారానికి త్వరలో అన్నిపరిశ్రమల యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మినరల్ పంప్స్ నామ్స్ ప్రకారమే కేటాయింపులు జరుగుతున్నాన్నారు. ప్రయివేటు సంస్థలలో వికలాంగులకు అవకాశం కల్పించాలని సూచించారు. అనంతరం పరిశ్రమ తరపున మునగాల రామ్మోహన్‌రావు మాట్లాడుతూ తమ పరిశ్రమలో ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాదిమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ప్రత్యక్షంగా 1,633 మంది ఉద్యోగులు ఉన్నారన్నారు. అందులో నియోజకవర్గానికి చెందిన వారే 1,220 మంది ఉన్నారని, జిల్లా వ్యాప్తంగా చూసుకున్నప్పుడు 1,391 మంది ఉన్నారన్నారు. మిగిలిన వారు ఇతర జిల్లాల, రాష్ట్రాల నుండి పనిచేస్తున్నారన్నారు. తమపరిశ్రమ ఈప్రాంత అభివృద్ధికి ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందన్నారు. ప్రజలు, వెలిబుచ్చిన, కలెక్టర్ సూచించిన అంశాలను పరిగణలోకి తీసుకొని వైద్యం, గ్రీనరీ, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈకార్యక్రమంలో పర్యావరణ ఈఈ సురేష్‌బాబు, ఆర్డీవో జగదీశ్‌రెడ్డి పాల్గొన్నారు. అభిప్రాయ సేకరణ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అదనపు ఎస్పీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో డీఎస్పీ ప్రకాష్‌యాదవ్, కోదాడ రూరల్ హుజూర్‌నగర్ సిఐలు రామకృష్ణారెడ్డి, రామలింగారెడ్డి బందోబస్తు ఏర్పాటు చేశారు.

నాల్గవ ప్లాంట్ విస్తరణకు సంపూర్ణ మద్దతు

మేళ్లచెరువు మండలంలోని మైహోమ్ సిమెంట్ పరిశ్రమ నాల్గవ ప్లాంట్ విస్తరణకు ప్రజల,ప్రజాప్రతినిధులు నుండి సంపూర్ణ మద్దతు లభించింది. గురువారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కలెక్టర్ వెంకట్రావు అధ్యక్షతన ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. నాల్గవ యూనిట్ ద్వారా 3.50 మెట్రిక్ టన్నుల క్లింకర్,3.90మెట్రిక్ టన్నుల సిమెంట్ సాలీనా ఉత్పత్తి అవుతుందని తెలిపారు. 33మంది తమ అభిప్రాయాలను పరిశ్రమ విస్తరణకు అనుకూలంగా వ్యక్తం చేశారు. 55 మంది రాత పూర్వకంగా అందించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఈఈ సురేశ్ బాబు, ఆర్డీవో జగదీష్‌రెడ్డి, పరిశ్రమ ప్రతినిధి మునగాల రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలు

- ఒకరి పరిస్థితి విషమం



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

అతివేగంగా వెళ్తున్న ఓ కారు ఎదురుగా వస్తున్న వస్తున్న మిల్క్ వ్యానును బలంగా ఢీకొనడంతో ఒకరికి తీవ్ర గాయాలు కాగా మరో ఐదుగురికి గాయాలైన సంఘటన గురువారం పీఏ పల్లి మండలం అంగడిపేట స్టేజి వద్ద జరిగింది. ఎస్సై ఏ.రంజిత్‌రెడ్డి, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడెం శెట్టిపాలెం గ్రామానికి చెందిన అనిల్ అనే ఫోటోగ్రాఫర్‌కు చెందిన రెనాల్ట్ కంపెనీ కైజర్ మోడల్ గల కొత్త టీఆర్ నెంబర్ గల కారులో నలుగురు స్నేహితులతో కలిసి మిర్యాలగూడ నుంచి కొండమల్లేపల్లి వైపనకు అతి వేగంగా వెళ్తుండగా మార్గ మధ్యలో గల అంగడిపేట రోల్లకల్లు స్టేజీ వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న వీఎస్ఆర్ మినీ పాల వ్యాన్ బలంగా ఢీకొట్టడంతో పాలవ్యాను రోడ్డుపై బోల్తాపడగా కారుకు ముందు భాగం మొత్తం నుజ్జు నుజ్జు కావడంతో కారులో ప్రయాణిస్తున్న కారు ఓనర్ అనిల్‌కు తీవ్ర గాయాలు కాగా అందులో ఉన్న నలుగురు స్నేహితులకు స్వల్ప గాయాలు అయ్యాయి. పాల వ్యాన్ డ్రైవర్‌కు గాయాలయ్యాయి. ఇదే సమయంలో అదే సమయంలో కొండమల్లేపల్లి నుంచి అంగడిపేట వైపుకు ప్యాసింజర్ ప్రయాణికులతో వెళ్తున్న ఆటో ఒక్కసారిగా రెండు వెహికల్ ఎదురెదురుగా ఢీకొనడంతో వెహికల్‌ని తప్పించబోయి ఆటో సహితం రోడ్డు ప్రక్కకు బోల్తా పడింది. ఆటోలో ప్రయాణిస్తున్న ఆరుగురు మహిళ ప్రయాణికులకు, చిన్నారులకు ఎవరికి గాయాలు కాలేదు. దీంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది. వెంటనే క్షతగాత్రులను అంబులెన్స్ ద్వారా దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడ కొంతమంది పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించి ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయనున్నట్లు ఎస్సై రంజిత్‌రెడ్డి తెలిపారు.

నృసింహ స్వామి ప్రాజెక్టు పనులను త్వరగా పూర్తి చేయాలి

- కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



నవతెలంగాణ- భువనగిరిరూరల్

బస్వాపురం నృసింహ స్వామి రిజర్వాయర్ ప్రాజెక్టు కింద చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం భువనగిరి మండలం బిఎన్ తిమ్మాపురం, బస్వాపూరం గ్రామ శివారులో ఏర్పాటు చేసిన బస్వాపూరం ప్రాజెక్టు(నృసింహ స్వామి రిజర్వాయర్)పరిధిలో చేపట్టిన వివిధ రకాల పనులను సంబంధించిన శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించబడిన బస్వాపూరం రిజర్వాయర్ కింద జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. బిఎన్ తిమ్మాపురం రైతులకు భూ నష్టపరిహారం త్వరలో చెల్లించాలని అధికారులను ఆదేశించారు. ఆకస్మిక తనిఖీలో కాళేశ్వరం ప్రాజెక్టు కింద జరగవలసిన పనులను వేగవంతం చేయాలని, సంబంధిత అధికారులకు కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. ఈసందర్భంగా ప్రాజెక్ట్ ఎస్సీ శ్రీనివాస్, ఆర్డీవో అమరేందర్, తహశీల్దార్ అంజిరెడ్డి, ఈ ఈ కుర్షీద్, ఎస్ డి సి శేఖర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులుపాల్గొన్నారు.

మాధవరం సరస్వతమ్మ మృతి బాధాకరం

ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్

డిండి మండలం కామేపల్లి గ్రామానికి చెందిన మాధవరం సరస్వతమ్మ మృతి బాధాకరమని దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం డిండి మండలం కామేపల్లి గ్రామంలో సరస్వతమ్మ దశదిన కర్మలో కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట డిండి మండల రైతు బంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మెన్ తుం నాగార్జున్‌రెడ్డి, ఎంపీపీ సలహాదారుడు మాధవరం జనార్ధన్‌రావు, అవిరినేని గోపాల్‌రావు, కొండల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

భూ నిర్వాసితులకు నష్టపరిహారం త్వరలో చెల్లించాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన ప్రాజెక్ట్ అధికారులతో కలిసి ప్రాజెక్టు నిర్మాణ పనులను డిపిఆర్ ను పరిశీలించి, పనులను వేగవంతం చేయాలని కోరారు. ప్యాకేజీ 14, 15, 16 యొక్క కాలువల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఎస్ ఈ శ్రీనివాస్, ఆర్డిఓ అమరేందర్, ఈ ఈ ఖుర్షీద్, ఎస్ డి సి శేఖర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

వీఓఏలపై ముఖ్యమంత్రి వరాల జల్లు

- వేతనాలు పెంచుతూ నిర్ణయం
- జిల్లాలో 1,140 మంది వీఓఏలకు లబ్ది
- యూనిఫామ్‌కు రెండు కోట్ల నిధుల కేటాయింపు
- రెన్యువల్ ఇకనుండి ఏడాదికి పెంపు

నవతెలంగాణ-నలగొండ కలెక్టరేట్

రక్షా బంధన్ కానుకగా, రాష్ట్రంలోని మహిళా సంఘాల సహాయకుల (వీఓఏ) వేతనాలను పెంచాలని ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు నిర్ణయించారు. సీఎం నిర్ణయం మేరకు వీరి వేతనాలు నెలకు రూ. 8 వేలకు పెరగనున్నాయి. తద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 17,608 మంది ఐకేపీ మహిళా సంఘాల సహాయకులకు (వీఓఏ) లబ్ది చేకూరనున్నది. సీఎం నిర్ణయం మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పెంచిన వేతనాలు సెప్టెంబర్ నెల నుంచి అమలులోకి వస్తాయి. వేతన పెంపు ద్వారా ఏడాదికి ప్రభుత్వ ఖజానా పై రూ. 106 కోట్ల అదనపు భారం పడనున్నది. అయినా ఖర్చుకు వెనకాడకుండా మహిళా సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ మానవీయ కోణంలో వేతన పెంపు నిర్ణయం తీసుకున్నారు.

ఇతర విజ్ఞప్తులకూ అంగీకరించిన సీఎం...

తమ జీతాలు పెంచాలని, తమకు యూనిఫాం కోసం నిధులను అందించాలని, తమకు ప్రతి మూడునెల్లకోసారి అమలవుతున్న రెన్యూవల్ విధానాన్ని సవరిస్తూ దాన్ని ఏడాదికి పెంచాలన్న విజ్ఞప్తులను తక్షణమే పరిష్కరిస్తూ సీఎం నిర్ణయం తీసుకున్నారు. కాగా తమకు జీవిత బీమా కూడా అమలు చేయాలనే మహిళా సంఘాల సహాయకుల విజ్ఞప్తికి సీఎం సానుకూలంగా స్పందించారు. తాము యూనిఫాం డ్రెస్ విధానాన్ని అనుసరిస్తామని, అందుకోసం నిధులు విడుదల చేయాలని మహిళా సంఘాల సహాయకుల అభ్యర్థన మేరకు ఏడాదికి రూ. 2 కోట్ల నిధులను అందించాలని సీఎం నిర్ణయించారు. మహిళా సంఘాల సహాయకుల విధులకు సంబంధించి, ప్రతి మూడు నెల్లకోసారి చేసే రెన్యూవల్ విధానాన్ని ఇకనుంచి ఏడాదికి చేసేలా సవరించాలని సీఎం నిర్ణయించారు. వీఓఏలు తమకు జీవిత బీమా అందించాలని సీఎంకు చేసుకున్న విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన సీఎం ఇందుకు సంబంధించిన విధి విధానాలను అధ్యయనం చేసి నివేదిక అందించాలని పంచాయితీ రాజ్ శాఖ మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావును ఆదేశించారు. కాగా... గతంలో తమను ఏ ప్రభుత్వమూ పట్టించుకోలేదని, స్వరాష్ట్రంలోనే సీఎం కేసీఆర్ తీసుకున్న మానవీయ నిర్ణయంతోనే తమకు నేడు నెల జీతాలతో భరోసా దొరికిందని, తమను ఆదరిస్తూ ఆసరానందిస్తూ భరోసాగా నిలిచినందుకు సీఎంకు రుణపడి వుంటామని పలువురు మహిళా సంఘాల సహాయకులు (వీఓఏ) తెలిపారు.




వీఓఏల జీతాల పెంపు వివరాలు

ఉమ్మడి రాష్ట్ర కాలంలో గ్రామాల్లో పొదుపు సంఘాలుగా ఏర్పడిన మహిళలకు సహాయకులుగా పనిచేస్తూ, సంఘానికి సంబంధించిన ఆర్థికపరమైన అంశాలు, తదితర సమాచారాన్ని నోట్ బుక్కుల్లో నమోదు చేసే విధులను స్వచ్ఛందంగా నిర్వహించేవారు. వీరి కృషిని కనీసం గుర్తించని నాటి ప్రభుత్వాలు వారి మానాన వారిని వదిలేసాయి. వారు సేవ చేస్తున్న మహిళా సంఘాలనుంచి మాత్రమే 'గ్రూపు లీడర్లు' గా కేవలం నెలకు రెండు వేల రూపాయలు గౌరవ వేతనం తప్ప వారికి మరో ఆసరా లేకుండేది. కాగా, పొదుపు సంఘాలలోని మహిళలను సంఘటితం చేస్తూ, వారిని చైతన్యపరుస్తూ సమన్వయకర్తలుగా బాధ్యతలు నిర్వహిస్తున్న వీఓఏల కృషిని, స్వచ్ఛందంగా వీరు చేస్తున్న సేవలను స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తించారు. తద్వారా సీఎం మానవీయ పాలనలో వీరికి కూడా ఎంతో కొంత గౌరవ వేతనం అందించాలని నిర్ణయం జరిగింది.

దాంతో 2016 సంవత్సరం నుంచి వీరికి నెలకు మూడు వేల రూపాయల గౌరవ వేతనం ప్రభుత్వం అందిస్తున్నది. అంతే కాకుండా అందరికీ ఇటీవలే పెంచిన పీఆర్సిని వీరికి కూడా అమలుచేస్తూ మరోమారు తన మానవీయ కోణాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించింది. దాంతో వీరికి ప్రభుత్వం అందించే వేతనం రూ.3,900 కు చేరింది. దాంతో మహిళా సంఘాలనుంచి అందే రెండు వేలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందే రూ.3,900 మొత్తం కలిపితే వీరి వేతనం కేవలం రూ.5,900 మాత్రమే. ఈ పరిస్థితుల్లో వీరు క్షేత్రస్థాయిలో పడుతున్న కష్టాన్ని గుర్తించిన సీఎం కేసీఆర్ మరోసారి ఆదకుని ఆసరానందించేందుకు నిర్ణయించారు. వారి విజ్ఞప్తి మేరకు రాఖీ పండుగ కానుకగా వీరి జీతాలను పెంచాలని నిర్ణయించారు.

పోరాటాల ఫలితంగానే వేతనాల పెంపు..

తుమ్మల వీరారెడ్డి (సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు)



సీఐటీయూ పోరాటాల ఫలితంగానే వీవోఏలా వేతనాల పెంపు జరిగింది. గత కొంతకాలం క్రితం రాష్ట్రవ్యాప్తంగా 30 రోజులకు పైగా కార్మికులు సమ్మె చేశారు. సమ్మె విరమించి వస్తే చర్చలు జరిపి సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హామీ ఇచ్చారు. అందులో భాగంగానే శుక్రవారం సిఐటియు నాయకులతో చర్చలు జరిపి వేతనాలను పెంపు చేశారు. వేతనాల పెంపుతో వివో ఏ లకు కొంత ప్రయోజనం కలుగుతుంది. వేతనాల పెంపు తోపాటు బీమాపై స్పష్టత ఇవ్వాలి, ఐడెంటి కార్డులు ఇవ్వాలి. వేతనాలను సంఘ బంధాల ద్వారా కాకుండా ప్రభుత్వమే నేరుగా చెల్లించాలి.

శ్రీశైలం కు ఘన సన్మానం



నవతెలంగాణ -ఆలేరుటౌన్

కాంగ్రెస్ పార్టీ ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన, పట్టణానికి చెందిన ఎగ్గిడి శ్రీశైలంను గురువారం ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిగిరి విద్యాసాగర్,ఓబీసీ, పట్టణ అధ్యక్షులు పోరల సతీష్ కుమార్, బహదూర్ పేట మాజీ సర్పంచ్, నరసింహులు, అజయ్, పరే. రమేష్, శ్రీకాంత్, ఆంజనేయులు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కిసాన్ సెల్ జిల్లా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షునిగా దశరథ



నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన గాజుల దశరథ కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నేను కరుడుగట్టిన కాంగ్రెస్ వారిని కాబట్టి అదేవిధంగా రైతుబిడ్డను నా మీద నమ్మకం ఉండి పదవి ఇచ్చినందుకు రైతుల పట్ల ఎల్లవేళలా ముందుండి వారి సమస్యలు పరిష్కరించి ఆదుకుంటామన్నారు.

యాదాద్రి జిల్లాలో ...

రెండు అసెంబ్లీ బీసీలకేనా?

- బీసీ మంత్రం పనిచేస్తుందా!
- బీర్ల, పంజాల ముందడుగు.



నవతెలంగాణ - భువనగిరి

రాష్ట్రంలోని పార్లమెంటు స్థానాల్లో రెండు అసెంబ్లీ స్థానాలకు బీసీల కేటాయిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ తీర్మానం చేసింది. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం లో అసెంబ్లీ స్థానాలలో జిల్లాలోని భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలు బీసీలకు కాంగ్రెస్ పార్టీ కేటాయిస్తుందని బీసీలు పెద్ద ఎత్తున టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పార్లమెంటు పరిధిలో రెండు స్థానాలు బీసీల కేటాయిస్తామని పదేపదే ప్రతి సమావేశంలో చెబుతున్నారు. అవసరమైతే తన సీటును బీసీలకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని తెలుపుతున్నారు. దీంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో రెండు పార్లమెంటు స్థానాలు 14 నియోజకవర్గాలు ఉన్నాయి. తుంగతుర్తి, మిర్యాలగూడ, నకిరేకల్, ఆలేరు, భువనగిరి, దేవరకొండ, హుజూర్ నగర్, నలగొండ, సూర్యాపేట, కోదాడ, మునుగోడు, నాగార్జునసాగర్ తో పాటు రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం, జనగామ జిల్లాలోని జనగాం అసెంబ్లీ స్థానాలు ఈ నియోజకవర్గంలోకి వస్తాయి .వాటిలో రెండు తుంగతుర్తి నకిరేకల్ (ఎస్సీ) స్థానాలు, దేవరకొండ ఒకటి (ఎస్టీ)స్థానం ఉన్నాయి . ఇబ్రహీంపట్నం, జనగాం మినహాయించి బీసీలకు నాలుగు స్థానాలు దక్కే అవకాశం ఉంది. ఇదే గనక జరుగుతే రాష్ట్ర చరిత్రలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో నాలుగు స్థానాలు కాంగ్రెస్ బీసీలకు కేటాయించడం మొదటిసారి అవుతుంది. దీంతో 12 అసెంబ్లీ స్థానాలలో ఏడు స్థానాలు ఎస్సీ, ఎస్టీ బీసీలకు వెళుతుండగా ఐదు స్థానాలు ఇతరులకు కేటాయించే అవకాశం ఉంది.

బీసీ మంత్రం పనిచేస్తుందా!

రానున్న అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్నాయి. .అందులో భాగంగా బీసీలకు నాలుగు సీట్ల మంత్రం పనిచేస్తుందా లేదా అనే విషయంపై పలువురు చర్చించుకుంటున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో సుమారు 55 శాతం బీసీలు ఉన్నారు. వారు గనక ఐక్యతతో ముందుకు పోతే కాంగ్రెస్ పార్టీ గెలవడంతోపాటు అధికార టీఆర్ఎస్‌కు వాళ్ల సీట్లు గల్లంతయ్యే అవకాశం ఉంది.

బీర్ల, పంజాల ముందడుగు.

భువనగిరి ఆలేరు నియోజకవర్గంలో సుమారు 28 మంది దరఖాస్తు చేసుకున్నారు అందులో భువనగిరి నుండి 11 మంది ఆలేరు నుండి 17 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరుగాక మరో నలుగురు అభ్యర్థులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, జిట్టా బాలకృష్ణారెడ్డి, అందెల లింగం యాదవ్, బిజెపి నుండి మరొకరు భువనగిరి అసెంబ్లీ కాంగ్రెస్ టికెట్ ఇస్తే కాంగ్రెస్ లో చేరడానికి సిద్ధంగా ఉన్నారు. ఐదు సంవత్సరాల నుండి ఆలేరు నియోజకవర్గంలో పోటీ చేయడానికి ఆ నియోజకవర్గం ఇంచార్జ్ బీర్ల ఐలయ్య కాంగ్రెస్ టికెట్ కోసం కృషి చేస్తున్నారు అదేవిధంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుచరులు పంజాల రామాంజనేయులు పోత్నక్ ప్రమోద్ కుమార్, తంగళ్ళపల్లి రవికుమార్ లు, భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం టికెట్ ఆశిస్తుండగా నియోజకవర్గంలో బీసీలకు కేటాయిస్తే అందులో పంజాల రామాంజనేయులు కు టికెట్ దక్కే అవకాశాలు ఉన్నాయని ఆ పార్టీ వారే చెప్తున్నారు. నియోజకవర్గం అంతా వాల్ పోస్టర్లను రామాంజనేయులు గౌడ్ బీర్ల ఐలయ్యలు ఇప్పటికే నింపి వేశారు.



అర్హులైన ప్రతి ఒక్కరూ ..

ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు నమోదు చేసుకోవాలని, వివిధ పక్షాలు ఓటు హక్కు ప్రతి ఒక్కరు పొందేందుకు సహకరించాలని, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఆలేరు తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఆలేరు నియోజకవర్గం సంబంధించి ఆయన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని, స్వీప్ కార్యక్రమాలను వివరించారు. వచ్చే అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకునేలా వివిధ రాజకీయ పార్టీలు కృషి చేయాలని కోరారు. స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలని, ఈ నెల 2, 3 తేదీలలో నిర్వహించే ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాల ద్వారా ఓటు నమోదుకు సహకరించాలని, మార్పులు, చేర్పులు, తొలగింపుల కొరకు ఫారమ్ 6, 7, 8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సెప్టెంబర్ 19వ తేదీ వరకు ఓటరు నమోదు కార్యక్రమం కొనసాగుతుందని, ఓటరు జాబితాలో పేర్లు, చిరునామా మార్పులు సవరణల కోసం అవకాశం కల్పించడం జరిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎపిక్ కార్డులకు సంబంధించి మొదటి, రెండవ దశలలో ఓటర్ కార్డులను స్పీడ్ పోస్ట్ ద్వారా ఓటర్లకు పంపిణీ చేయడం జరిగిందని, మూడవ దశలో ఉన్నటువంటి ఓటరు కార్డులు ముద్రణ దశలో ఉన్నాయని, వీటిని కూడా స్పీడ్ పోస్ట్ ద్వారా అందరు ఓటర్లకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా ఓటరు గుర్తింపు ఎపిక్ కార్డు పోగొట్టుకున్నట్లయితే డూప్లికేట్ కార్డు కోసం మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతి బుధవారం సమావేశం ఏర్పాటు చేసి వివరాలను అందించడం జరుగుతుందని, బూతు లెవల్ అధికారుల వివరాలను రాజకీయ పార్టీలకు అందించడం జరిగిందని, అలాగే రాజకీయ పార్టీలు కూడా తమ బూత్ లెవల్ ఏజెంట్ల వివరాలను ఇవ్వాలని, వాటి వివరాలను ఆన్లైన్ లో అప్డేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో, బూత్ లెవల్ స్థాయిలో సమావేశాలు జరుగుతాయని, ఓటర్ నమోదు మార్పులు, చేర్పులు, తొలగింపులపై సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతిధులకు ఓటరు నమోదు కార్యక్రమంపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు. స్వీప్ ప్రచార కార్యక్రమాలలో భాగంగా ఈవీఎం యంత్రాల ద్వారా ఓటు వేసే విధానంపై అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ఎన్నికల అధికారి, తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య సీపీఐ(ఎం) , టీడీపీ, బీఆర్ఎస్, బీజేపీ, బీఎస్పీ , పార్టీలకు చెందిన చిరిగే శ్రీనివాస్, మోరిగాడి రమేశ్, రాచర్ల నరసింహులు, మోరిగాడి శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడదాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్, సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

నవ తెలంగాణ- ఆలేరుటౌన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల పైన ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. ఆలేరు పట్టణంలో గురువారం సీపీఐ, సీపీఐ(ఎం) ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం నుంచి, రాష్ట్రం వరకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అన్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశానందుతున్నాయని బియ్యము, పప్పులు ధరలు కొండెకాయని అన్నారు .నరేంద్ర మోడీ ప్రభుత్వం 2014 ఎన్నికల సందర్భంగా ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని , ఆచరణలో శూన్యమని పేర్కొన్నారు. యువతకు ఉపాధి కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. కార్పొరేట్ శక్తులకు లాభాలు కట్టబెట్టే విధానాలు తీసుకొస్తున్నారని ఎద్దేవా చేశారు. నిత్యావసర సరుకుల పైన జిఎస్టి, పన్నులు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన అనంతరము తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసిందని గుర్తు చేశారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హెూదా, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం, నిజామాబాదులో పసుపు బోర్డు, రాష్ట్రానికి గిరిజన యూనివర్సిటీ ,రాష్ట్రంలో మూడు ఎయిర్ పోర్టులు, చేనేత పై జిఎస్టి తొలగింపు చేస్తామని హామీలు ఇంతవరకు అమలు కాలేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని 2006 అడవి హక్కుల చట్టం ప్రకారం 11. 5 లక్షల ఎకరాలకు హక్కు పత్రాలు ఇస్తామని, కేవలం నాలుగు లక్షల ఎకరాలకు మాత్రమే ఇచ్చారన్నారు. దళితులకు, గిరిజనులకు మూడెకరాల భూమి ఊసే లేదని అన్నారు. కార్మికులకు కనీస వేతనాలు సవరించలేదని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని, గృహ లక్ష్మి పథకం తీసుకొచ్చారని అన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ, సీపీఐ(ఎం) సంఘటితంగా పోరాడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు, సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెక్క వెంకటేష్ ,సీనియర్ నాయకులు ఐలి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



మంత్రి ప్రజలకు క్షమాపణ చెప్పాలి

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

వట్టే జానయ్య యాదవ్‌కు 9ఏండ్ల పూర్తి అండదండలతో ఉన్న మంత్రి జగదీశ్‌రెడ్డి సూర్యాపేట ప్రజలకు క్షమాపణ చెప్పాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగదీశ్ రెడ్డి గెలిచిన 6నెలలకే నియోజకవర్గంలో తన అనుచరులతో ఇసుక ,ల్యాండ్ మాఫియాలకు భూకబ్జాలు పాల్పడుతూ కోట్ల రూపాయలకు పడగేత్తారని విమర్శించారు. పార్టీ చెందిన బిసి నాయకుడు జానయ్య యాదవ్ ఎమ్మెల్యే టికెట్ కావాలని కోరుతుంటే అతన్ని దొంగ గా ఎందుకు చిత్రీకరిస్తున్నారని ఆయన మంత్రి ని ప్రశ్నించారు. 2018 ఎన్నికల సమయంలో మంత్రి గెలుపు కోసం ఒక మండలం అంత ఖర్చులు పెట్టుకున్న అని ఆ నాయకుడు చాలా సందర్భంలో చెప్పడం జరిగిందని పేర్కొన్నారు. అలాంటి వ్యక్తికి డీసీఎంఎస్ చైర్మెన్‌గా ఒక పెద్ద హెూదా కల్పించి చివరి దశలో తనను దొంగా ,భూకబ్జా ధారునిగా కేసులు పెట్టడం వెనుక ఉన్న రహస్యం ఎంటిదో చెప్పాలన్నారు. కలెక్టరేట్ వద్ద దళితుల భూములను అతి తక్కువ ధరలకు విక్రయించి దళితుల పొట్టను కొట్టిన చరిత్ర జగదీశ్ రెడ్డిది అని ఆరోపించారు. మంత్రి జగదీష్ రెడ్డి రాష్ట్రానికి గజదొంగ అయితే వట్టే జానయ్య యాదవ్ సూర్యాపేట జిల్లా దొంగా అని విమర్శించారు. అవినీతికి పాల్పడిన జగదీశ్ రెడ్డి ని మంత్రి వర్గం నుంచి సస్పెండ్ చేయాలనీ ఆయన డిమాండు చేశారు. అదేవిధంగా మంత్రి పై ఈడీ విచారణ చేపట్టాలన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్



నవతెలంగాణ-కేతపల్లి


రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక మెజార్టీతో గెలుపొంది అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్ ధీమా వ్యక్తం చేశారు. కేతపల్లి మండలంలోని చీకటిగూడెం గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కోట శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన కాంగ్రెస్ నాయకుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న సీఎం కేసీఆర్‌ను ప్రజలు గద్దెను దింపి సాగనంపన్నున్నారని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చెయ్యాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కోట పుల్లయ్య, మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండీ.యూసుఫ్ జానీ, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బయ్య ముత్తయ్యయాదవ్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు నకిరేకంటి మంగమ్మ, చీకటిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యదర్శి కోట వెంకన్న, ఉపాధ్యక్షుడు గోపయ్య, ఎన్ఎస్‌యూఐ నాయకులు గణేష్, యస్సీ సెల్ సెల్ అధ్యక్షుడు ప్రభాకర్, వడ్డే నాగేశ్వరరావు, రామకోటయ్య, బలరాములు, కోట యాదగిరి, కోట చినరామయ్య రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విజయంలో బూత్ కమిటీ లే కీలకం

- జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్

నవతెలంగాణ-నకిరేకల్

బీఆర్ఎస్ విజయంలో బూత్ కమిటీలే కీలకమని జెడ్పిటిసి మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు అన్నారు. మండలంలోని పాలెం గ్రామంలో గురువారం బీఆర్ఎస్ వార్డు స్థాయి భూతి కమిటీలను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి రానున్న శాసనసభ ఎన్నికల్లో విజయం సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నోముల కేశవరాజు, దళిత బంధు కోఆర్డినేటర్ దైద పరమేశం, కోఆప్షన్ సభ్యులు తాసిల్ ఖాన్, సర్పంచ్ ఏకుల కవిత, విజయ్ కుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు నోముల తేజ్‌కుమార్, మాజీ ఎంపీటీసీలు నాగెల్లి వెంకటయ్య, మాచర్ల స్వామీ, వార్డు మెంబెర్స్ నోముల పాపులు, చింత శివ, జక్కు వెంకట్‌రెడ్డి, అంజయ్య, సైదులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే భగత్‌కు టిక్కెట్ ఇవ్వడం ఆనందదాయకం

నంతెలంగాణ-త్రిపురారం

నాగార్జనసాగర్‌లో తిరిగి ఎమ్మెల్యే నోముల భగత్‌కు టిక్కెట్ ఇవ్వడం చాలా ఆనందదాయకమని త్రిపురారం మండల నాయకత్వం తెలిపారు. త్రిపురారంలో సుశీల నరసింహరెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నాగార్జున సాగర్ ఎమ్మెల్యే అభ్యర్థి టిక్కెట్‌ను మరొక సారి నోముల భగత్‌కు ఇవ్వడం పట్ల సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. నోముల కుటుంబం సాగర్ నియోజకవర్గంకు వచ్చిన తరువాత నియోజకవర్గంలో చాలా అభివృద్ధి పనులు చేపట్టారు. నోముల భగత్‌ను గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుకగా అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు నరేందర్, మాధ ధన లక్ష్మి, వెంకటచారి, రామ చంద్రయ్య, గుడిపాటి నగేష్, మదా వెంకటేశ్వర్లు, ఇండ్ల నాగరాజు, ఎంపీటీసీలు, సర్పంచ్ చీమట మట్టయ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేసీఆర్ అవినీతిని వదిలిపెట్టేదిలేదు..

- బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి తరుణ్‌చుగ్

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

కేసీఆర్ చేసిన అవినీతిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని బీజేపీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి తరుణ్ చుగ్ అన్నారు. నల్లగొండ బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన అసెంబ్లీల నియోజకవర్గస్థాయి కోర్ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ఓటు వేసేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు బీ టీమ్‌గా ఉందని, ఆ రెండూ వచ్చే ఎన్నికల్లో విపక్షంలోనే కూర్చోబోతున్నాయని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. అవినీతికి పాల్పడిన ఢిల్లీ డిప్యూటీ సీఎం మనిష్ సిసోడియా జైలు పాలయ్యారని, తప్పు చేసింది ఎవరైనా సరే.. జైలుకెళ్లక తప్పదని, అది కేసీఆర్‌కు మినహాయింపే కాదని చెప్పారు. కేసీఆర్ అవినీతిని వదిలిపెట్టే ప్రసక్తేలేదని, ఆట ఇప్పుడే మొదలైందని తెలిపారు. మునుగోడులో నన్ను ఓడించేందుకు వంద మంది ఎమ్మెల్యేలు వచ్చారని గుర్తు చేశారు.

మంత్రి పక్కన ఉన్న దండుపాళ్యం బ్యాచ్ పై విచారణ జరపాలి

- జిల్లాలో జగదీశ్‌రెడ్డి రాజ్యాంగం నడుస్తుంది
- బీఆర్ఎస్ నాయకుల అవినీతి అక్రమాల పై త్వరలోనే బహిరంగ లేఖ
- రాజకీయ వాటా అడిగినందుకే బీసీ బిడ్డ పై అక్రమ కేసులు
- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు



నవతెలంగాణ-సూర్యాపేట

2014 ముందు కాంగ్రెస్ నాయకుల దగ్గర ఉన్న దండుపాళ్యం బ్యాచ్ వ్యక్తులే ఇప్పుడు మంత్రి జగదీష్ రెడ్డి పక్కన ఉండి అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని వారిపై న్యాయ విచారణ జరిపించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం స్థానిక తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ రాజ్యాంగం నడవడం లేదని జిల్లాలో మంత్రి జగదీష్ రెడ్డి రాజ్యాంగ నడుస్తుందని ఆయన విమర్శించారు. 2014 ముందు కాంగ్రెస్ నాయకుల దగ్గర ఉన్న దండుపాళ్యం బ్యాచ్ వ్యక్తులే ఇప్పుడు మంత్రి జగదీష్ రెడ్డి పక్కన ఉండి అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కానీ వారందరినీ ప్రోత్సహిస్తూ,ఇప్పుడు ఒక బీసీ బిడ్డ రాజకీయ వాటా అడిగినందుకు డీసీఎంఎస్ చైర్మన్ ఒట్టే జానయ్య యాదవ్ పై అక్రమ కేసులు పెట్టించి నాన ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. గత తొమ్మిదేండ్లు జానయ్యని పక్కనే కూర్చోబెట్టుకొని ఈరోజు ఎమ్మెల్యే టికెట్ అడిగినందుకు కేసులు బనాయిస్తున్నారని అన్నారు. అదేవిధంగా మంత్రి పక్కన ఉండే అనేక మంది రాజకీయ నాయకులు చేసిన అక్రమాల పై ఎందుకు కేసులు పెట్టించలేదని ఆయన ప్రశ్నించారు.అధికార పార్టీకి చెందిన ఒక నాయకుడు కుడ కుడ గుట్టను తవ్వి తన కొడుకు స్మారకార్థం పేరుతో కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిలో 10 కుంటలు ఆక్రమించి ఇల్లు నిర్మించారని విమర్శించారు.మరో నాయకుడు ఉర్లుగొండలోని 8 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించాడని, ఇంకొకరు మూసి కెనాల్ ఆక్రమించి వెంచర్ కోసం ఎంపీ నిధుల నుండి రోడ్డు వేయించారని తెలిపారు. ప్రభుత్వ భూములు ఆక్రమించి గుట్టల సైతం తవ్వి కనుమరుగయ్యే విధంగా ఆక్రమించారని, చివ్వెంల మండలంలో మరో నాయకుడు చేసే అరాచకాలు,భూ అక్రమాల గురించి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు. వీరందరూ కోట్ల రూపాయల ఆస్తులు ఆక్రమించుకుంటే వారిపై చర్యలు శూన్యము అని ధ్వజమెత్తారు. కానీ ఒక బీసీ నాయకుడు రాజకీయంగా ప్రశ్నించినందుకు తొక్కినారా తీస్తా అనడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మంత్రి పక్కన ఉన్న అనేకమంది అవినీతిపరులపై తొక్కినార తీయాలని మంత్రి ని డిమాండ్ చేశారు. త్వరలోనే దండుపాల్యం అవినీతి ముఠా పై బహిరంగ లేఖ తీయనున్నట్లు ఆయన వెల్లడించారు ఈ సమావేశంలో కర్నాటి కిషన్, సలిగంటి వీరేందర్, చలమల్ల నరసింహ, గజ్జల వెంకటరెడ్డి,అరూరు శివ, పందిరి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.